# నివాస్ న్యూస్

## తెలుగు దిన పత్రిక

సంపుటి : 01 సంచిక : 425 ఎడిటర్ : బజ్జుర్ల శ్రీనివాస్, ప్రకాష్ జాదవ్, బుధవారం.30.07.2025 పేజీలు :6 వెల : రూ.4



## రిపోర్టర్లు కావలెను

నివాస్ న్యూస్ దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ క్రైమ్ రిపోర్టర్లు నియోజక వర్గాల వారీగా ఆర్ సి ఇన్‌చార్జిలు మరియు రిపోర్టర్లు కావలెను

ఫోన్ నెంబర్ : 8099995078
97058 52875

## నివాస్ న్యూస్ డిజిటల్ పేపర్ కోసం స్కాన్ చేయండి


# రాష్ట్ర కేబినెట్ నిర్ణయాలు ఇవే



**హైదరాబాద్ నివాస్ న్యూస్ జూలై 29**

స్థానిక సంస్థలు, విద్య, ఉద్యోగాల కల్పనలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ శాసనసభ ఆమోదించిన బిల్లులకు చట్ట బద్ధత కల్పించాలని కేబినెట్ నిర్ణయించింది. బీసీ రిజర్వేషన్ల విషయంలో కేంద్రం వైఖరిని నిరసిస్తూ ఆగస్టు 5, 6, 7 తేదీల్లో ఢిల్లీలో ధర్నా చేయనుంది. ఆగస్టు 5న మంత్రులతో కలిసి సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీకి వెళ్లనున్నారు. రాష్ట్రపతి, ప్రధానితో పాటు ఇండియా కూటమి నేతల మద్దతు కోరనున్నారు.

# తెలంగాణ విద్యార్థుల ప్రయోజనాలు కాపాడండి: మంత్రి దామోదర



**హైదరాబాద్ నివాస్ న్యూస్ జూలై 29**

తెలంగాణ ఎం బి బి ఎస్ .కౌన్సెలింగ్‌లో స్థానికత అంశంపై అడ్వకేట్ జనరల్ ఏజీ సుదర్శన్ రెడ్డితో మంత్రి దామోదర రాజనర్సింహ చర్చించారు. తెలంగాణ విద్యార్థుల ప్రయోజనాలు కాపాడేలా సుప్రీంకోర్టులో గట్టిగా వాదనలు వినిపించాలని మంత్రి విజ్ఞప్తి చేశారు. స్థానికులకే మెడికల్ సీట్లు దక్కేలా గతేడాది ప్రభుత్వం జీవో 33 తీసుకొచ్చింది. స్థానిక కోటా సీట్లు తమకూ ఇవ్వాలని ఇతర రాష్ట్రాల్లో చదివిన విద్యార్థులు కోర్టును ఆశ్రయించారు. దీనిపై ఆగస్టులో విచారణ జరగనుంది.

# రెండు బిల్లులను ఆమోదించిన అసెంబ్లీ రవాణా శాఖ మంత్రి పొన్నం



**హైదరాబాద్ నివాస్ న్యూస్ జూలై 29**

స్థానిక సంస్థల్లో, విద్య, ఉద్యోగాల్లో బీసీ రిజర్వేషన్ పెంపు కోసం రూపొందించిన రెండు బిల్లులను అసెంబ్లీ ఆమోదించిందని రవాణ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు ఈ రెండు బిల్లులను మార్చి 22వ తేదీన రాష్ట్ర గవర్నర్ వద్దకు పంపించామని తెలిపారు. ఈ బిల్లును రాష్ట్రపతి వద్దకు గవర్నర్ పంపారన్నారు ఇది రాష్ట్రపతి వద్ద పెండింగ్‌లో ఉందని చెప్పారు. అయితే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని హైకోర్టు డెడ్ లైన్ విధించిందని గుర్తు చేశారు. సోమవారం తెలంగాణ సచివాలయంలో సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన దాదాపు 5 గంటల పాటు కేబినెట్ సమావేశం జరిగింది. ఈ సమావేశం అనంతరం మంత్రి పొన్నం ప్రభాకర్ విలేకరులతో మాట్లాడుతూ.. బీసీ రిజర్వేషన్ పెంపు బిల్లుకు కేంద్రం ఆమోదించేలా ప్రయత్నం చేయాలంటూ తెలంగాణలోని బీజేపీ ఎంపీలకు ఆయన సూచించారు. లికడుపులో కత్తులు పెట్టుకుని కొందరు బీసీ బిల్లును అడ్డుకుంటున్నారంటూ బీజేపీ నేతలపై ఆయన పరోక్ష విమర్శలు గుప్పించారు.అలాగే ఈ బిల్లు ఆమోదానికి కేంద్రంపై ఒత్తిడి పెంచాలని ఈ కేబినెట్‌లో నిర్ణయించామని చెప్పారు. అందుకోసం లిసీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో ఢిల్లీకి వెళతామన్నారు ఈ బిల్లుకు రాష్ట్రపతి ఆమోదం తెలుపాలని కోరుతున్నామని పేర్కొన్నారు. ఈ బిల్లు ఆమోదించాలని కోరడానికి ఆగస్ట్ 5, 6, 7 తేదీల్లో తాము ఢిల్లీలోనే ఉంటామనిపొన్నం ప్రభాకర్ వివరించారు. అలాగే ఈ పర్యటనలో భాగంగా రాజ్యసభలో ప్రతిపక్షనేత, లోక్‌సభలో ప్రతిపక్ష నేతలను సైతం తాము కలుస్తామన్నారు. అదే విధంగా పార్లమెంట్‌లో సైతం ఈ అంశాన్ని లేవనెత్తాలని ప్రతిపక్ష పార్టీలకు చెందిన నేతలను కోరనున్నట్లు చెప్పారు.

ఈ బీసీ బిల్లుకు మద్దతు తెలిపే వారంతా ఢిల్లీకి రావాలని ఆయన పిలుపు నిచ్చారు. రాష్ట్రపతి అపాయింట్‌మెంట్ కోసం ప్రయత్నాలు ప్రారంభించామని పేర్కొన్నారు. బీసీ బిల్లుకు మద్దతు ఇవ్వాలంటూ బీజేపీ ఎంపీలకు మంత్రి పొన్నం ప్రభాకర్ సూచించారు. న్యాయపరమైన చిక్కులు రాకుండా కుల గణనను పూర్తి చేశామన్నారు.

# రిజర్వేషన్ల సుడిగుండంలో రేవంత్ సర్కార్!

**హైదరాబాద్ నివాస్ న్యూస్**

జూలై 29 బీసీ రిజర్వేషన్ల బిల్లు లేదా ఆర్డినెన్స్‌లకు ఆమోద ముద్ర వేయించుకోవడానికి ఢిల్లీలోనే పోరాటం చేయాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించింది. కాంగ్రెస్ పార్టీ తరపున కాకుండా ప్రభుత్వం తరపునే ఢిల్లీలో జంతర్ మంతర్ లో ధర్నా చేయాలని నిర్ణయించారు. వచ్చే నెలలో మూడు రోజుల పాటు కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులంతా ఢిల్లీలో మకాం వేసి ధర్నాలు, భేటీలు జరపనున్నారు. అయితే ఎన్ని చేసినా రిజర్వేషన్ల బిల్లుకు లేదా ఆర్డినెన్స్‌కు ఆమోదం లభించడం దాదాపుగా అసాధ్యం. కానీ బీజేపీని తప్పు పట్టవచ్చు. దాని వచ్చే లాభం ఎంత అనేది ఆమాత్రం అస్పష్టం.

రాజ్యాంగాన్ని సవరిస్తేనే బీసీ రిజర్వేషన్లు

రిజర్వేషన్ల రాజకీయం చాలా అంటే చాలా జరిగిపోయిన రాజకీయం. దేశవ్యాప్తంగా జరుగుతున్నాయి. సుప్రీంకోర్టు పెట్టిన రూల్ ప్రకారం రిజర్వేషన్లు యాభై శాతం దాటకూడదు. అన్ని రాష్ట్రాల్లోనూ ఈ లిమిట్ కు రిజర్వేషన్లు చేరాయి. కానీ డిమాండ్లు పెరిగిపోతూనే ఉన్నాయి. ఇప్పుడు ఆ రిజర్వేషన్లను ఇవ్వాలంటే.. రాజ్యాంగసవరణ చేయాలి. ప్రస్తుత పరిస్థితుల్లో అది సాధ్యం కాదు. ఏదైనా రాజకీయ పార్టీ రిజర్వేషన్లు ఇస్తామంటే ప్రజలు కూడా నమ్మడం మర్చిపోయారు. అదో జిమ్మిక్ అనుకుంటున్నారు.

42 శాతం బీసీ రిజర్వేషన్లు ఇస్తామని కాంగ్రెస్ హామీ



బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని కాంగ్రెస్ కామారెడ్డి డిక్లరేషన్ లో ప్రకటించింది. కాంగ్రెస్ పార్టీ ఉద్దేశం.. కేంద్రంలోనూ తమ పార్టీ అధికారంలోకి వస్తుందని.. అప్పుడు దేశవ్యాప్తంగా కులగణన చేసి జనాభా ప్రాతిపదికన అందరికీ రిజర్వేషన్లు ఖరారు చేస్తామని అనుకున్నారు. కానీ కేంద్రంలో కాంగ్రెస్ రాలేదు. ఇప్పుడు చెప్పినట్లుగా తెలంగాణలో 42 శాతం రిజర్వేషన్లు ఇచ్చి తీరాలి. తమ పార్టీ కేంద్రంలో రాలేదు కాబట్టి కష్టమని ప్రజలను కన్విన్స్ చేయాల్సింది పోయి.. పోరాడి సాధిస్తామని రాజకీయం ప్రారంభించారు.

స్థానిక ఎన్నికలను రిస్క్ లో పెట్టుకుని ఏం ప్రయోజనం?

స్థానిక సంస్థలకు పదవి కాలాలు ముగిసిపోయి చాలా కాలం అయింది. వాటికి ఎన్నికలు నిర్వహించాలని కోర్టు కూడా ఆదేశించింది. కోర్టు ఉత్తర్వుల ప్రకారం నెలాఖరులోపు రిజర్వేషన్లు ఖరారు చేసి.. ఆ తర్వాత రెండు నెలల్లో ఎన్నికలు పూర్తి చేయాల్సి ఉంది. కానీ బీసీ రిజర్వేషన్ల బిల్లు, ఆర్డినెన్స్ వెనక్కి రాకపోవడంతో.. ఆ రిజర్వేషన్లు ఖరారు చేయలేదు. చేయాలని కూడా అనుకోవడం లేదు. అంటే స్థానిక ఎన్నికలు మళ్లీ వాయిదా పడినట్లే. స్థానిక ఎన్నికలు నిర్వహించకపోతే కాంగ్రెస్ పార్టీ క్యాడర్ కూడా ఇబ్బందికరమే. కేంద్రం నుంచి ఆయా సంస్థలకూ రావాల్సిన నిధులూ రావు. స్థానిక ఎన్నికలకు భయపడుతున్నారని విపక్షాలు విమర్శించే అవకాశం ఉంది.

బీజేపీపై నిందలేసి తప్పించుకోవచ్చా ?

తాము నిఖార్సుగా ఉన్నామని.. కులగణన చేపట్టామని %%బీసీలకు రిజర్వేషన్లు కల్పించాల్సిందేనని కాంగ్రెస్ బీజేపీని అంటోంది. సాధ్యం కాని హామీని కాంగ్రెస్ పార్టీ ఇస్తే తాము ఎందుకు అమలు చేయాలని బీజేపీ అనుకుంటుంది. ఈ రాజకీయంలో కాంగ్రెస్ పార్టీ బీజేపీని నిందించడం ఖాయమే. కానీ ఇది వర్కవుట్ అవుతుందా అన్నదే అసలు ప్రశ్న.

# రెండు బిల్లులను వెంటనే చట్టబద్ధత కల్పించాలని రాష్ట్ర మంత్రి మండలి రాష్ట్రపతికి విజ్ఞప్తి చేసింది

**హైదరాబాద్ నివాస్ న్యూస్ జూలై 29**

స్థానిక సంస్థలు అలాగే, విద్య, ఉద్యోగాల కల్పనలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ రాష్ట్ర శాసనసభ ఆమోదించిన రెండు బిల్లులకు వెంటనే చట్ట బద్ధత కల్పించాలని రాష్ట్ర మంత్రిమండలి రాష్ట్రపతి ని విజ్ఞప్తి చేసింది. ఈ అంశంపై ముఖ్యమంత్రి శ్రీ ఎ. రేవంత్ రెడ్డి నేతృత్వంలో రాష్ట్ర మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలతో పాటు బీసీ సంఘాల ప్రతినిధులు ఆగస్టు 5, 6, 7 తేదీల్లో ఢిల్లీ వెళ్లాలని నిర్ణయించారు.

డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రి అధ్యక్షతన జరిగిన మంత్రిమండలి సమావేశం స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అంశంపై సుదీర్ఘంగా చర్చించింది.

స్థానిక సంస్థలతో పాటు విద్య, ఉద్యోగాల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ గత మార్చి నెలలో శాసనసభలో ఆమోదించిన రెండు బిల్లులు గవర్నర్ ద్వారా రాష్ట్రపతి కి పంపించడం జరిగింది.

స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహించాలని రాష్ట్ర హైకోర్టు విధించిన గడువు సమీపిస్తుండగా, ప్రస్తుతం బిల్లు రాష్ట్రపతి వద్ద పెండింగ్‌లో ఉంది.



ఈ నేపథ్యంలో ఆగస్టు 5, 6, 7 తేదీల్లో నేరుగా కలిసి విజ్ఞప్తి చేయడానికి వీలుగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అపాయింట్‌మెంట్ కోరాలని నిర్ణయించారు. రిజర్వేషన్ల సాధన కోసం ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని, ఈ విషయంలో అన్ని పార్టీలు సహకరించాలని మంత్రిమండలి కోరింది. మంత్రిమండలి నిర్ణయాలను మంత్రులు పొన్నం ప్రభాకర్ , కొండా సురేఖ వాకిటి శ్రీహరి గార్లతో కలిసి మీడియా సమావేశంలో వివరించారు.

# ఎపిలో క్రియేటర్ అకాడమీ ఏర్పాటుకు అవగాహన ఒప్పందం

## మంత్రి లోకేష్ సమక్షంలో టెజారాక్ట్, యూట్యూబ్ అకాడమీలతో ఎంఒయు

**ఆంధ్ర ప్రదేశ్ నివాస్ న్యూస్**

జూలై 29 సింగపూర్‌ఆంధ్రప్రదేశ్ లో సృజనాత్మక ఆర్థిక వృద్ధి కోసం క్రియేటర్ అకాడమీని స్థాపించడానికి రెండు ప్రధాన సంస్థలతో రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ సమక్షంలో ఎపి ప్రభుత్వం అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. సింగపూర్ షాంగ్రీలా హెూటల్ లో జరిగిన కార్యక్రమంలో టెజారాక్ట్, యు ఎస్ ఐ. ఎన్ సి ప్రెసిడెంట్ తేజ ధర్మ, యూట్యూబ్ అకాడమీ ఇండియా హెడ్ అర్జున్ దొరైస్వామి, ఎపి ప్రభుత్వం ఐటి కార్యదర్శి కాటంనేని భాస్కర్ ఎంఓయుపై సంతకాలు చేశారు. ఈ ఒప్పందం ప్రకారం సృజనాత్మక కంటెంట్ తయారీ కోసం ఎపి ప్రభుత్వం సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ను ఏర్పాటు చేస్తుంది. పాఠ్యాంశాలు, శిక్షణా కార్యక్రమాలకు గూగుల్ సంస్థ వనరులు, సాంకేతికత,



నైపుణ్యాలను అందించనుండగా, టెజారాక్ట్ సంస్థ ఫిజికల్ సెటప్, నిర్వహణ, రోజువారీ కార్యకలాపాలను పర్యవేక్షిస్తుంది. డిజిటల్ కంటెంట్ పరిశ్రమలో విజయం సాధించేందుకు ఔత్సాహిక సృష్టికర్తలను సన్నద్ధం చేయడం, వారికి అవసరమైన స్కిల్స్, నాలెడ్జి, వనరులు సమకూర్చడం ఈ ఒప్పందం ముఖ్యోద్దేశం. సృజనాత్మక ఆర్థిక వ్యవస్థలో నవీన ఆవిష్కరణలను ప్రోత్సహించడం ద్వారా దేశ ఆర్థికాభివృద్ధికి తోడ్పాటును అందించడమే ఒప్పందం ప్రధాన లక్ష్యమని రాష్ట్ర మంత్రి నారా లోకేష్ అన్నారు.









# పీఏసీ సమావేశంలో జగన్ కీలక వ్యాఖ్యలు




**ఆంధ్ర ప్రదేశ్ నివాస్ న్యూస్ జూలై 29**

ప్రభుత్వ వేధింపులపై ప్రత్యేక యాప్ తెస్తున్నాం వైసీపీ కార్యకర్తలను ఎవ్వరు వేధించినా..ఆధారాలు యాప్‌లో అప్‌లోడ్ చేయొచ్చు పార్టీ డిజిటల్ లైబ్రరీలో అన్నీ సేవ్ చేస్తాం-జగన్ అధికారంలోకి రాగానే డిజిటల్ లైబ్రరీ ఓపెన్ చేస్తాం అందరికీ సినిమా చూపిస్తాం-జగన్ వడ్డీతో సహా తిరిగి చెల్లిస్తాం-జగన్

# నాయి బ్రాహ్మణ వివాహ వేదికను వినియోగించుకోండి

## -నాయి బ్రాహ్మణ ఉద్యోగ వెల్ఫేర్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు డాక్టర్ లక్ష్మీనారాయణ



**సంగారెడ్డి: జులై 29 (నివాస్ న్యూస్ ప్రతినిధి)**

సంగారెడ్డి నాయి బ్రాహ్మణ ఉచిత వివాహ పరిచయ వేదికను వినియోగించుకోవాలని నాయి బ్రాహ్మణ ఉద్యోగ వెల్ఫేర్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు డాక్టర్ లక్ష్మీనారాయణ, మాజీ తాసిల్దార్ కిష్టయ్య పిలుపునిచ్చారు. మంగళవారం సంగారెడ్డి నాయి బ్రాహ్మణ సేవా సంఘం కార్యాలయంలో నాయి బ్రాహ్మణ సేవా సంఘం గౌరవ అధ్యక్షులు దత్తాత్రి ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వివాహ వేదిక కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రారంభించిన నాయి బ్రాహ్మణ ఉద్యోగ వెల్ఫేర్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు డాక్టర్ లక్ష్మీనారాయణ, మాజీ తాసిల్దార్ కిష్టయ్య. అనంతరం నాయి బ్రాహ్మణ ఉద్యోగుల వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు యాదయ్య, ప్రధాన కార్యదర్శి సుకుమార్ తో కలిసి వారు కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నూతనంగా ప్రారంభించిన ఉచితంగా వివాహ పరిచయ వేదిక నిర్వాహకులను అభినందించారు. పెళ్లి సంబంధాల కోసం చూస్తున్న నాయి బ్రాహ్మణులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అలాగే పునర్వివాహ సంబంధాల కోసం చూస్తున్న వితంతువులు, డైవోర్సీలు కూడా తమకు నచ్చిన భాగస్వామిని ఈ వివాహ పరిచయ కార్యక్రమం ద్వారా వెతుక్కునే అవకాశముందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో నాయి బ్రాహ్మణ వధూవరుల కోసం ఎదురుచూస్తున్నటువంటి తల్లిదండ్రులు, వాళ్ళ పిల్లలు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా పిలుపునిచ్చారు. నాయి బ్రాహ్మణ తల్లిదండ్రులకు వధూవరుల పరిచయం మాది, నిర్ణయం మీది అని తెలిపారు. వెల్ఫేర్ అసోసియేషన్ కోశాధికారి నర్సింలు, నాయి బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షుడు లకుడారం మాణిక్ ప్రభు, వర్కింగ్ ప్రెసిడెంట్ సాయినాథ్, ప్రధాన కార్యదర్శి శ్రీశైలం, ఉపాధ్యక్షులు, పెంటయ్య, రంజోల్ ప్రభు, కార్యదర్శి మురహరి, కోశాధికారులు శేఖర్, స్వాగత్ ప్రభు, యువత జిల్లా అధ్యక్షులు మారేపల్లి నర్సింలు, యువత గౌరవ అధ్యక్షులు ఆంజనేయులు, అధ్యక్షుడు చరణ్, ప్రధాన కార్యదర్శి రాము, వర్కింగ్ ప్రెసిడెంట్ పాండు, కోశాధికారి నర్సింలు, ముఖ్య సలహాదారులు సంగమేశ్వర్, సంగమేశ్, హనుమంతు, రాజు తదితరులు పాల్గొన్నారు.

# వీర్యం దందాని బట్టబయలు చేసిన హైదరాబాద్ పోలీసులు






**హైదరాబాద్, నివాస్ న్యూస్ జులై 29**

డబ్బుల ఆశ చూపుతూ వీర్యం కొనుగోలు చేస్తు నిబంధనలకు విరుద్ధంగా ల్యాబ్ పై గోపాలపురం పోలీసుల దాడి ఒకరిద్దరిని అదుపులోకి తీసుకున్నటు సమాచారం! సిటీ పోలీస్ మరో కీలక దందాను అడ్డుగోడా వేశారు "ఇండియన్ స్పెర్మ్ టెక్" పేరుతో ఎటువంటి అనుమతులు లేకుండా నడుస్తున్న ల్యాబ్ పై దాడి చేసి పలువురిని అదుపులోకి తీసుకున్న పోలీస్ ఈ దాడిలో వీరి "వీర్యం" దందా బయటపడింది. డబ్బుల ఆశ చూపించి దాతలుగా కొందరిని ఎంచుకొని నిబంధనలకు విరుద్ధంగా వ్యాపారం చేస్తున్న వారిని అదుపులో తీసుకొని మరి కాసేపట్లో కోర్టులో హాజరుపరచనున్న గోపాలపురం పోలీసులు..

# జలాశయాలకు పెరిగిన ప్రవాహం

గుంటూరు జిల్లా ప్రతినిధి : ఉమ్మడి జిల్లాలో జలాశయాలకు నీటి ప్రవాహం పెరిగింది. మంగళవారం కృష్ణాతీరంలో జలకళ సంతరించుకుంది. శ్రీశైలం నుంచి 2,91,229 క్యూసెక్కుల నీరు దిగువకు విడుదల చేయగా నాగార్జున సాగర్‌కు 2,58,111 క్యూసెక్కుల నీరు వస్తోంది. సాగర్ నుంచి 2,48,215 క్యూసెక్కుల నీరు దిగువకు విడుదల చేస్తున్నారు. ఇందులో పులిచింతలకు 2,18,473 క్యూసెక్కుల నీరు వస్తోంది. పులిచింతల నుంచి దశల వారీగా ప్రకాశం బ్యారేజికి నీటి విడుదలను పెంచుతున్నారు.

# కేజేఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి కుమారుడు కేజేఆర్ జయరామిరెడ్డి పుట్టినరోజు సందర్భంగా ఆశా వర్కర్లకు చీరలు పంపిణీ

**బొల్లారం: జులై 29 (నివాస్ న్యూస్ ప్రతినిధి)**

బొల్లారం మున్సిపల్ పట్టణ అధ్యక్షుడు బిజెపి నాయకుడు కేజేఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి కుమారుడు (జూనియర్) కొత్వాల్ జయరాం రెడ్డి పుట్టినరోజు సందర్భంగా సమాజ శ్రేయస్సు తమ శ్రేయస్సు గా భావించి అహర్నిశలు కష్టపడుతున్నటువంటి ఆశ వర్కులకు చీరలు పంపిణీ చేయడం జరిగింది. ఎప్పుడు ప్రజల కోసం పగలు రాత్రి తేడా లేకుండా ఎవరికి ఏ ఇబ్బంది కలిగి ఉన్న ఆశ వర్కర్లు వారి ఇంటికి వెళ్లి ఆరోగ్య విషయాలను చూడడం సమాజ శ్రేయస్సు కోసం కష్టపడే ఆశ వర్కర్లకు మా కుమారుడు పుట్టినరోజు సందర్భంగా చీరలు ఇవ్వడం చాలా సంతోషంగా భావిస్తున్నానని కేజెఆర్ ఆనంద్ కృష్ణా రెడ్డి అన్నారు. అలాగే బొల్లారంలోని చర్చి బస్తిలో ఉ ండే మనెమ్మ కుమారుడు రవి 30 సంవత్సరాలు లివర్ ప్రాబ్లం తో బాధపడుతున్న రవి తల్లి మన్నెమ్మ ఆనంద్ కృష్ణారెడ్డి గారికి వచ్చి నా కొడుకుకు లివర్ ప్రాబ్లం ఉంది సార్ నేను పెన్షన్ తోనే జీవనం సాగిస్తున్నాను నాకు ఏదైనా సహాయం చేయమని కోరగా ఆనంద్ కృష్ణారెడ్డి వెంటనే స్పందించి తన ఇంటికి వెళ్లి మూడు నెలల సరిపోయే నిత్యవసర సరుకులు మరియు ఖర్చుల నిమిత్తం 5000 రూపాయలు ఇచ్చి బాధపడకమ్మా ఒక కొడుకులా నేను నీకు అండగా ఉంటాను







ఏ అర్ధరాత్రి ఇబ్బంది కలిగిన వెంటనే నాకు ఫోన్ చేయమని చెప్పి రావడం జరిగింది. మన్నెమ్మ సంతోషంతో నువ్వు నీ పిల్లలు చల్లగా ఉండాలి బిడ్డ అని తన చల్లని చేతులతో ఆనంద్ కృష్ణారెడ్డిని, వారి కుటుంబాన్ని దీవించడం జరిగింది.

# డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ డీటీఎఫ్ సభ్యత్వ నమోదు ప్రచారం.

నివాస్ న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గ0 మాగనూర్ మండలం 317 జీవో బాధితుల మానసిక క్షోభను ప్రభుత్వ0 పరిగణలోకి తీసుకొని న్యాయం చేయాలి.సమస్యను సమూలంగా పరిష్కరించాలి. విద్యార్థుల సంఖ్యను పరిగణలోకి తీసుకొని వర్క్ అడ్జస్ట్మెంట్ను సత్వరగా పూర్తి చేయాలి. పెండింగ్లో ఉన్న డి ఏ లను, పిఆర్సి ని వెంటనే ప్రకటించాలి. -ప్రభుత్వ పాఠశాలల్లో గ్రంథాలయాలను, సైన్స్ ల్యాబ్స్ ను పరిపుష్టం చేయాలి. పెండింగ్లో ఉన్న అన్ని డి ఏ లను, ప్రకటించాలి. నూతన పిఆర్సి ని వెంటనే అమలు చేయాలి. ఆగస్టు 1 వ తేదీన జిల్లా కేంద్రాల్లో జరిగె యూఎస్పిసి ధర్నాను విజయవంతం చేయండి డెమొక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్, ఆధ్వర్యంలో ఇవాళ మాగనూరు మండలంలోని నేరడగం,ఉ జ్జెల్లి, వర్కూర్,సంగంబండ మాగనూర్ హై స్కూల్, అడవి సత్యారం, కోల్పూర్ పాఠశాలల్లో జరిగిన సబ్యత్వ నమోదుకు ఉపాధ్యాయుల నుంచి అపూర్వ స్పందన వచ్చి0ది.ఇది డీటీఎఫ్ పట్ల ఉపాధ్యాయులోకపు నమ్మకానికి ఉదహరణగా తెలియచేస్తున్నాము. తెలంగాణలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ వరుసగా రెండు బడ్జెట్లోనూ 7.5 శాతం మాత్రమే నిధులను ప్రకటించింది. తన ఎన్నికల హామీల్లో మాత్రం 15% నిధులను ఇస్తామని ప్రకటించి0ది. 15% నిధులను అనే మాటను వెంటనే ఆచరణలోకి తీసుకురావాలని విద్యారంగానికి సరిపడా నిధులను సమకూర్చి పాఠశాల విద్యను పరిపుష్టం చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాం. అంతేకాకుండా గ్రామాల్లో నెలకొన్న చాలా పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరత ఉ న్నది.మౌలిక సదుపాయాల కొరత ఉన్నది. తరగతి గదులు, టాయిలెట్స్ కొరత,వంటి సమస్యలతో కునా రిల్లుతున్నాయి



వీటన్నిటిని ప్రభుత్వం వెంటనే పరిగణలోకి తీసుకుని, ప్రతి తరగతికి ఒక ఉపాధ్యాయుడిని, విద్యార్థుల సంఖ్యతో సంబంధం లేకుండా కేటాయించి ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలి. ప్రభుత్వ ప ప్రభుత్వ పాఠశాలల్లో గ్రంథాలయాన్ని బలోపేతం చేయాలి. విద్యార్థులలో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించేందుకు సైన్సు ల్యాబ్స్ ను కూడా తప్పనిసరిగా పాఠశాల ఏర్పాటు చేయాలి, 317 జీవో బారిన పడి, మానసిక క్షోబను అనుభవిస్తున్న ఉపాధ్యాయుల పరిస్థితిని ప్రభుత్వం మానవతా దృక్పథంతో పరిశీలించి, ఆ సమస్యను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని,డి ఏ ,పి ఆర్ సి ని వెంటనే ప్రకటించాలని డీటీఎఫ్ గా ప్రభుత్వాన్ని కోరుతున్నాం.ఈ సభ్యత్వ నమోదు ప్రచారంలో డి టీ ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి సూర్యచంద్ర. జిల్లా అధ్యక్షురాలు హైమావతి. మాగనూరు మండల ప్రధాన కార్యదర్శి స్పందన, మండల అధ్యక్షులు రాజు, జిల్లా కార్యదర్శి శ్రీ విధ్య రాష్ట్ర కౌన్సిలర్ పరంధాములు తదితరులు పాల్గొన్నారు.

# బిచ్చగాళ్ల "వీర్యం".. అడ్డాకూలీల "అండం"!

**వీర్యం, అండాల దందాలో వికృత పార్శ్వాలు**

**చదువురానివారికైతే.. బిర్యానీ పొట్లం, మందు బాటిల్**

**విద్యావంతులకు రూ.4వేల వరకు చెల్లించి వీర్యం సేకరణ**

**అండ దానం చేసే మహిళలకు 20-25 వేలు**

**పోలీసు దర్యాప్తులో విస్తుపోయే విషయాలు**

**బిచ్చగాళ్లకు బిర్యాని.. అడ్డా కూలీలకు మద్యం.. కొంచెం చదువుకున్న వారికైతే**

**రూ. వెయ్యి నుంచి 4 వేలు! అదే మహిళలకైతే రూ.20 వేల నుంచి రూ.25 వేల దాకా ఇస్తారు!!**

**హైదరాబాద్ నివాస్ న్యూస్ జులై 29**

హైదరాబాద్ వీర్యం, అండాల సేకరణ పేరుతో నగరంలో జరుగుతున్న వికృత దందా ఇది!! సంతాన భాగ్యం లేక దాతల నుంచి వీర్యం, అండాల వంటివి కోరుకునేవారు.. ఆ దాతలు బాగా చదువుకున్నవారై, మంచి తెలివితేటలు కలిగినవారై ఉండాలని భావిస్తారు. కానీ.. ఈ దందా నడిపేవారు వారికి అంటగడుతున్నది బిచ్చగాళ్లు, అడ్డాకూలీల వీర్యాన్ని, అండాలను! 'ఇండియన్ స్పెర్మ్ టెక్ క్రయోసిస్టమ్ క్లినిక్' పేరుతో సికింద్రాబాద్లో ఈ దందా నడుపుతున్న ఏడుగురు నిందితులను అరెస్టు చేసిన పోలీసులు.. దీనిపై లోతైన దర్యాప్తు చేయగా విస్తుపోయే విషయాలు వెలుగుచూశాయి. ఈ క్లినిక్ యజమాని, మేనేజర్గా వ్యవహరిస్తున్న పంకజ్ సోని తన వద్ద కొంతమందిని ఏజెంట్లుగా, టెక్నీషియన్లుగా నియమించుకున్నాడు. వారు.. బిచ్చగాళ్లకు, అడ్డాకూలీల వంటివారికి డబ్బు ఆశ చూపించి వారి నుంచి వీర్యం, అండాలను సేకరిస్తున్నారు. ఆర్ట్ (అసిస్టెడ్ రీ ప్రొడక్టివ్ టెక్నాలజీ) నిబంధనల ప్రకారం ఆరోగ్యవంతులైన వ్యక్తుల నుంచి, అదీ 21 నుంచి 55 ఏళ్లలోపు ఉన్నవారి నుంచి.. వారికి అన్నిరకాల వైద్యపరీక్షలూ నిర్వహించి, ఎలాంటి జన్యువ్యాధులు, అంటువ్యాధులు లేవని నిర్ధారించుకున్న తర్వాత మాత్రమే వీర్యం సేకరించాలి. ఒక దాత నుంచి గరిష్ఠంగా 25సార్లు మాత్రమే వీర్యాన్ని సేకరించాలి. ఒక దాత నుంచి తీసుకున్న వీర్యాన్ని ఒక మహిళకు ఒకసారి గర్భధారణకు మాత్రమే ఉపయోగించాలి. కానీ.. స్పెర్మ్ క్లినిక్లు ఈ నిబంధనలన్నింటినీ తోసిరాజని ఒకే వ్యక్తి నుంచి వారానికొకసారి చొప్పున వీర్యం సేకరిస్తున్నాయి. ఉదాహరణకు.. ఇండియన్ స్పెర్మ్టెక్ ఏజెంట్లు బిచ్చగాళు , అడ్డాకూలీలను సంప్రదించి.. "వారానికోసారి ఇక్కడకు వచ్చి మేం చెప్పినట్లు చేస్తే మందుతో పాటు బిర్యానీ ఇప్పిస్తామంటూ వారికి ఆశపెట్టేవారని తెలిసింది. లేదంటే



వాటికి సరిపడా రూ 500–1000 చేతిలో పెట్టి పంపేవారని సమాచారం. అలా వచ్చేవారు.. తమకు తెలిసిన మహిళలను తీసుకొస్తే.. వారి నుంచి అండాలు సేకరించేవారు. అది కొంచెం కష్టమైన పని కావడంతో మహిళలకు ప్రతిసారీ రూ.20 వేల నుంచి రూ.25 వేలు చెల్లించేవారని తెలిసింది. నిందితులను మరోసారి కస్టడీకి తీసుకొని విచారించేందుకు గోపాలపురం పోలీసులు కోర్టులో కస్టడీ పిటిషన్ దాఖలు చేసినట్లు తెలిసింది.

# తెలంగాణ హైకోర్టుకు అదనపు న్యాయమూర్తులు!

**హైదరాబాద్ నివాస్ న్యూస్ జులై 29**

తెలంగాణ హైకోర్టుకు కొత్తగా నలుగురు అదనపు న్యాయమూర్తులు నియమితులయ్యారు. న్యాయవాదుల కోటాలో గౌస్ మీరా మొహియుద్దీన్, సుద్దాల చలపతిరావు, వాకిటి రామకృష్ణారెడ్డి, గాడి ప్రవీణ్‌కుమార్ హైకోర్టు అద నపు న్యాయమూర్తులుగా బాధ్యతలు స్వీకరించను న్నారు. హైకోర్టు న్యాయవాదులుగా ఉన్న వీరిని అదనపు జడ్జిలుగా నియమించాలం టూ సుప్రీంకోర్టు కొలీజియం చేసిన సిఫారసులకు తాజా గా రాష్ట్రపతి ఆమోదముద్ర వేశారు. దీంతో ఈ నలుగు రు అదనపు న్యాయమూ ర్తుల నియామకాలను నోటిఫై చేస్తూ కేంద్ర న్యాయ శాఖ ఉత్తర్వులు జారీచేసింది. హైకోర్టులో మొత్తం ఉండా ల్సిన న్యాయమూర్తుల సంఖ్య 42 కాగా ప్రస్తుతం 26 మంది పనిచేస్తున్నారు కొత్తగా నలుగురు న్యాయమూర్తుల చేరికతో ఈ సంఖ్య 30కి చేరనుంది. వీరిలో గౌస్ మీరా మొహీ యొద్దీన్, చలపతిరావు సుద్దాల, వాకిటి రామకృష్ణారెడ్డి, ప్రవీణ్ కుమార్,లు అదనపు న్యాయమూర్తులుగా నియమితులయ్యారు.




# జక్కన్నపల్లి-నర్వ మధ్య రూ.2.90 కోట్లతో బీటీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపనచేసిన మంత్రి వాకిటి శ్రీహరి

**నివాస్ న్యూస్ ప్రతినిధి**

నారాయణపేట జిల్లా.నర్వ మండలంలో మౌలిక సదుపాయాల అభివృద్ధికి వేగం వాకిటి శ్రీహరి చేతుల మీదుగా 3 కిలోమీటర్ల బీటీ రోడ్డు పనులకు శంకుస్థాపన నర్వ మండలంలోని జక్కన్నపల్లి గ్రామం నుండి నర్వ వరకు రూ.2 కోట్ల 90 లక్షల నిధులతో నిర్మించనున్న 3 కిలోమీటర్ల బీటీ రోడ్డు పనులకు ఈరోజు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర పశు సంవర్ధక, డైరీ అభివృద్ధి, యువజన సేవలు, క్రీడల మరియు మత్స్యశాఖ మంత్రివర్యులు డా. వాకిటి శ్రీహరి గారు పాల్గొన్నారు. గ్రామీణ ప్రాంతాలలో రవాణా సౌకర్యాలు మెరుగుపరచడం ద్వారా అభివృద్ధి వేగాన్ని పెంచే దిశగా ప్రభుత్వం కృషి చేస్తోందని ఈ




సందర్భంగా మంత్రివర్యులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు జలంధర్ రెడ్డి, పోలీస్ చంద్రశేఖర్ రెడ్డి, జగదభి రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు

# శ్రీవారికి బంగారు శంఖు, చక్రాలు విరాళం



**తిరుమల నివాస్ న్యూస్ జులై 29**

చెన్నైకు చెందిన సుదర్శన్ ఎంటర్ ప్రైజెస్ సంస్థ తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామికి మంగళవారం సుమారు రూ.2.40 కోట్లు విలువైన దాదాపు రెండున్నర కేజీల బంగారు శంఖు, చక్రాలను విరాళంగా అందించింది. ఈ మేరకు ఆ సంస్థ ప్రతినిధులు శ్రీవారి ఆలయంలోని రంగ నాయకుల మండపంలో టీటీడీ అదనపు ఈవో శ్రీ సి.హెచ్.వెంకయ్య చౌదరికి శంఖు, చక్రాలను అందజేశారు.టీటీడీ ముఖ్య ప్రజా సంబంధాల అధికారిచే జారీ చేయబడింది.

# ఫోన్ మాట్లాడుతూ బండి నడిపితే కఠిన చర్యలు



**నివాస్ న్యూస్ ప్రతినిధి**

పల్నాడు జిల్లా : ఏ మాత్రమూ భద్రత ప్రమాణాలు పాటించకుండా వాహనాలు నడపడం, ప్రధానంగా సెల్‌ఫోన్ మాట్లాడుతూ వాహనాలు నడిపే వారిపై కఠినంగా వ్యవహరించాలని పల్నాడు జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు, ఎస్.పి కె.శ్రీనివాసరావు ఆదేశించారు. జిల్లా రోడ్డు భద్రత కమిటీ సమావేశం నరసరావుపేటలోని కలెక్టరేట్‌లో మంగళవారం జరిగింది. కమిటీ చైర్మన్ అయిన కలెక్టర్ పి.అరుణ్‌బాబు ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ఎస్.పి కె.శ్రీనివాసరావు మాట్లాడుతూ జిల్లాలో వాటిల్లిన రోడ్డు ప్రమాదాల నివేదికలు పరిశీలించి ప్రమాదాల నివారణకు చేపట్టాల్సిన అంశాలపై పలు సూచనలు చేశారు.

## ప్రైవేట్ స్కూల్స్ బస్సులపైన ప్రత్యేక తనిఖీలు చేపట్టిన జోగులాంబ జిల్లా ఆర్టీఏ అధికారులు










**గద్వాలజిల్లా నివాస్ న్యూస్ జూలై 29**

గద్వాల మరియు మల్దకల్ ప్రాంతాలలో సుడిగాలి పర్యటన చేస్తూ,బస్సులను ఆపి తనిఖీలు చేస్తున్నారు. నిబంధనలు ఉల్లంఘించిన బస్సులను సీజ్ చేస్తున్న ఆర్టీఏ అధికారులు. స్కూల్ బస్సులు కండిషన్ లేకున్నా, ఫిట్నెస్ లేకుండా మరియు పర్మిషన్ లేకున్నా డ్రైవర్లకు డ్రైవింగ్ లైసెన్స్ లేకున్నా రోడ్లపైకి అట్టి వాహనాలు వస్తే అలాగే స్కూల్ బస్ డ్రైవర్లు ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేస్తే ఉపేక్షించేదే లేదన్న గద్వాల జిల్లా ఆర్టీఏ అధికారులు. స్కూల్ బస్ తనిఖీలలో భాగంగా విద్యార్థుల యోగక్షేమాలని అడిగి తెలుసుకుంటున్న ఆర్టీఏ అధికారులు రాములు

## ప్రళయ్ క్షిపణి పరీక్ష విజయవంతం!



**హైదరాబాద్ నివాస్ న్యూస్ జూలై 29**

డి ఆర్ డి ఓ అభివృద్ధి చేసిన బాలిస్టిక్ క్షిపణి ప్రళయ్ అత్యధిక, అత్యల్ప రేంజ్‌ను అంచనా వేయనున్న ప్రళయ్ ఒడిశాలో క్షిపణి పరీక్ష విజయవంతం


## ఏడేళ్లుగా సహజీవనం పెళ్లికి నో చెప్పడంతో వివాహిత ఆత్మహత్యాయత్నం



**సూర్యాపేట జిల్లా నివాస్ న్యూస్ జూలై 29**

తెలంగాణ సూర్యాపేట జిల్లా కోదాడలో తనను పెళ్లి చేసుకుంటానని నమ్మించి మోసం చేశాడని ఆరోపిస్తూ ఓ వివాహిత ప్రియుడు ఇంటి ముందు పెట్రోల్ పోసుకొని ఆత్మహత్యాయత్నం చేసింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. పెళ్ళై భర్తకు దూరంగా ఉంటున్న ఓ మహిళ ఏడేళ్ల నుంచి కోమరబండకు చెందిన యువకుడితో సహజీవనం చేస్తోంది. తనను పెళ్లి చేసుకోవాలని ఆ మహిళ కోరగా అతడు నిరాకరించడంతో ప్రియుడి ఇంటి ముందు పెట్రోల్ పోసుకుని ఆత్మహత్యకు యత్నించింది.

## నవోదయ దరఖాస్తు తేదీ ఆగస్టు 13 కి పెంచడం జరిగింది



नवोदय विद्यालय समिति
शिक्षा मंत्रालय
(स्कूल शिक्षा एवं साक्षरता विभाग)
भारत सरकार
बी-१५, संस्थानिक क्षेत्र, सेक्टर-६२
नोएडा - २०१३०७ (उत्तरप्रदेश)
वेबसाइट - www.navodaya.gov.in

Navodaya Vidyalaya Samiti
Ministry of Education
(Dept. of School Education & Literacy)
Government of India
B-15, Institutional Area, Sector-62
Noida - 201307 (Uttar Pradesh)
Website - www.navodaya.gov.in

F.No.1-1/2026-NVS (Exam)/513 Dated: 29.07.2025

To
The Deputy Commissioner
Navodaya Vidyalaya Samiti
All Regional Offices

**Sub: Extension of last date to submit online application form for class VI JNVST 2026 –reg.**

Madam/Sir,

It is to inform that the last date of submission of online application for class VI Jawahar Navodaya Vidyalaya Selection Test 2026 is extended up to **13.08.2025** due to administrative reasons.

You are requested to ensure that the registration for class VI is enhanced within the extended period. Draft notification in English is forwarded with the request to make arrangement to translate the same into regional languages and publish in the same regional language newspaper **(8cm X 6cm)** in which the earlier notification was released in this regard. DC NVS RO Lucknow will make arrangement to publish the notification in English/Hindi in daily newspapers at national level in which first notification was published. The notification for extension of last date should be published positively on 30.07.2025. Please ensure that the Principals of JNVs may release press note free of cost in the respective districts. On any account, individual schools should not notify separately on payment basis. It is also requested to ensure that the notification for extension of last date to submit the class VI Jawahar Navodaya Vidyalaya Selection Test applications is uploaded in different platforms of RO/JNVs immediately.

This issues with the approval of the Competent Authority.

**Encl: Notification**

Yours faithfully,
(Nayan Kishor Patel)
Deputy Commissioner (Examination)

Copy to:
1. The Director, CBSE (IT-Unit), Dwarka Sector 23, New Delhi – for information
2. The Director, CBSE (PE-Unit), Dwarka Sector 23, New Delhi – for information
3. Principal of all JNVs for information with a request to upload the notice in their websites & also for wide publicity.

**ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ జూలై 29**

నవోదయ దరఖాస్తు చేసుకొనుటకు చివరి తేదిని ఆగష్టు 13వ తేది వరకు పెంచటం జరిగింది. గమనించగలరు..

## అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వం తోనే సాధ్యం ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎమ్మెల్సీ దండే విఠల్



**అదిలాబాద్ జిల్లా నివాస్ న్యూస్ జూలై 29**

తిర్యాణి మండల కేంద్రం లో జిల్లా పరిషత్ సెకండరి పాఠశాలలో 3.25 కోట్ల నిధులతో మంజూరైన బాలుర వసతి గృహానికి భూమి పూజ చేసి శిలాఫలకాన్ని ప్రారంభించిన ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎమ్మెల్సీ దండే విఠల్ ప్రారంభించిన అనంతరం ఎమ్మెల్సీ మాట్లాడుతూ తిర్యాణి మండలాన్ని అన్ని విధాలుగా అబివృద్ధి చేస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక విద్యా వ్యవస్థను ప్రతిష్టపరిచిందని వర్షాకాలం పూర్తి తర్వాత పనులు ప్రారంభం అవుతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షులు కొక్కిరాల విశ్వ ప్రసాద్ కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు జువ్వాజి అనిల్ గౌడ్ ఎంపీడీవో వేముల మల్లేష్ ఎంఈఓ అంజయ్య మరియు మండల అధికారులు తాజా మాజీ ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## శ్రీ స్వయంభు పాంబండ పంచముఖ ఆంజనేయ దేవాలయాన్ని దర్శించుకున్న ప్రముఖ సంఘ సేవకులు గవర్నర్ చే తెలంగాణ రాష్ట్ర స్థాయి సిల్వర్ గోల్డ్ అవార్డు గ్రహీత వలస సుభాష్ చంద్రబోస్



**కరీంనగర్ జిల్లా నివాస్ న్యూస్ జూలై 29**

మంగళవారంరోజు కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం గ్రామ పరిధిలోని శ్రీ స్వయంభు పాంబండ పంచముఖ ఆంజనేయ స్వామి వారి దివ్య క్షేత్రము నాగుల పంచమి సందర్భంగా ప్రముఖ సంఘ సేవకులు రాష్ట్ర గవర్నర్ చే తెలంగాణ రాష్ట్ర స్థాయి సిల్వర్ గోల్డ్ అవార్డు గ్రహీత వలస సుభాష్ చంద్రబోస్ నాగదేవతను పుట్టను పంచముఖ హనుమాన్ ను ప్రదక్షణ చేసి అభిషేకం చేసి దర్శనం చేసుకోవడం జరిగింది ఈ సందర్భంగా వలస సుభాష్ చంద్రబోస్ మాట్లాడుతూ ప్రసిద్ధి పొందుతున్న శ్రీ స్వయంభు పాంబండ పంచముఖ ఆంజనేయ స్వామి వారి దివ్య క్షేత్రము హనుమాన్ భక్తజనం ఆలయ అభివృద్ధికి సహాయ సహకారాలు అందించాలని ఆయన వేడుకున్నారు ప్రకృతి సిద్ధంగా ఉన్న ఈ దివ్య క్షేత్రము దినదిన అభివృద్ధి చెందాలని ఆయన ఆకాంక్షించారు ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని పాడి పంటలు పశుపక్షాలు బాగుండాలని ఆయన కోరారు పంచముఖ హనుమాన్ దివ్య దర్శనం ఎంతో మహా భాగ్యమని ఆయన పేర్కొన్నారు తీర్థ ప్రసాదాలు స్వీకరించారు పంచముఖ హనుమాన్ దేవాలయ ఉపవాసకులు దేవాలయ వ్యవస్థాపకులు పూజ ఉమేష్ స్వామీజీ వారి వెంట సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ చిగురుమామిడి మండల కోఆర్డినేటర్ కోనేటి రవీందర్ భక్తులు తదితరులు పాల్గొన్నారు

## రాజస్థాన్‌కు చెందిన వ్యక్తి హైదరాబాద్‌లో 3.5 లక్షల విలువైన నల్లమందుతో పట్టుబడ్డాడు




**హైదరాబాద్ నివాస్ న్యూస్ జూలై 29**

జూలై 29, 2025న, శంషాబాద్ డీటీఎఫ్ హైదరాబాద్‌లో నల్లమందు కలిగి ఉండి అమ్ముతున్నందుకు రాజస్థాన్‌కు చెందిన దినేష్‌ను అరెస్టు చేసింది. అత్తాపూర్‌లోని పాండురంగ నగర్‌లోని అతని దుకాణం నుండి పోలీసులు 755 గ్రాముల నల్లమందును స్వాధీనం చేసుకున్నారు. దినేష్ 50 గ్రాముల ప్యాకెట్లలో నల్లమందును విక్రయిస్తున్నాడు, వాటి ధర 20,000. స్వాధీనం చేసుకున్న మాదకద్రవ్యాల మొత్తం విలువ ?3.5 లక్షలు ఉంటుందని అంచనా. నల్లమందుతో పాటు, ఒక మొబైల్ ఫోన్ మరియు ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు. ఎక్సైజ్ సూపరింటెండెంట్ కృష్ణ ప్రియ బృందం చేసిన విజయవంతమైన ఆపరేషన్‌ను ప్రశంసించారు.

# మరో పరువు హత్య

### ప్రియుడితో మాట్లాడుతోందని అక్కను హత్య చేసిన తమ్ముడు!

**అక్క మెడకు వైరు బిగించి హత్య**
**ఆపై అక్క స్పృహ కోల్పోయిందని బంధువులకు సమాచారం**
**పోలీసుల ప్రాథమిక విచారణలో నేరాన్ని అంగీకరించిన నిందితుడు**
**2023 నాటి షాద్‌నగర్ పరువు హత్యను గుర్తు తెచ్చిన ఘటన**

**రంగారెడ్డి జిల్లా నివాస్ న్యూస్ జులై 29**

రంగారెడ్డి జిల్లా కొత్తూరు మండలం పెంజర్ల గ్రామంలో ఒక దారుణ ఘటన చోటుచేసుకుంది. ప్రియుడితో ఫోన్‌లో మాట్లాడుతోందని ఆగ్రహంతో ఊగిపోయిన తమ్ముడు రోహిత్ (20), తన అక్క రుచిత (21) మెడకు వైరు బిగించి ఊపిరాడకుండా చేసి హత్య చేశాడు. ఈ ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. పోలీసుల కథనం ప్రకారం గ్రామానికి చెందిన మేస్త్రీ దేశాల రాఘవేందర్, సునీత దంపతులకు ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు. వారి పెద్ద కుమార్తె రుచిత డిగ్రీ పూర్తి చేసి, ఎంబీఏ అడ్మిషన్ కోసం ఎదురుచూస్తోంది. అదే గ్రామానికి చెందిన ఒక యువకుడితో ఆమెకు ప్రేమ వ్యవహారం నడుస్తోంది. ఈ విషయంపై గతంలో కుటుంబంలో గొడవలు జరిగాయి, పంచాయితీ కూడా జరిగింది. అప్పుడు రుచిత, ఆ యువకుడు ఇకపై మాట్లాడుకోబోమని చెప్పడంతో సమస్య తాత్కాలికంగా సద్దుమణిగింది. అయితే, కొంతకాలం నుంచి రుచిత మళ్లీ తన ప్రియుడితో ఫోన్‌లో సంభాషణలు మొదలుపెట్టింది. ఈ విషయంపై తమ్ముడు రోహిత్ ఆమెను పదేపదే మందలిస్తూ వచ్చాడు. నిన్న తల్లిదండ్రులు పనుల కోసం బయటకు వెళ్లగా, ఇంట్లో రుచిత, రోహిత్ మాత్రమే ఉన్నారు. ఈ సమయంలో రుచిత తన ప్రియుడితో ఫోన్‌లో మాట్లాడుతుండగా రోహిత్ గమనించి ఆమెతో తీవ్రంగా గొడవపడ్డాడు. కోపంతో రోహిత్ ఒక వైరుతో ఆమె మెడను బలంగా బిగించి, ఊపిరాడకుండా చేయడంతో రుచిత అక్కడికక్కడే చనిపోయింది.

రోహిత్ అరెస్ట్.. పోలీస్‌ల దర్యాప్తు



రుచిత చనిపోయిన తర్వాత, రోహిత్ బంధువులకు ఫోన్ చేసి, "అక్క స్పృహ కోల్పోయింది" అని సమాచారం ఇచ్చాడు. బంధువులు వచ్చి పరిస్థితిని పరిశీలించిన తర్వాత, వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. కొత్తూరు పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని, రుచిత మృతదేహాన్ని పోస్ట్‌మార్టం కోసం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. రోహిత్‌ను అదుపులోకి తీసుకొని, హత్య కేసు నమోదు చేశారు. ప్రాథమిక దర్యాప్తులో రోహిత్ తన నేరాన్ని ఒప్పుకున్నట్లు పోలీసులు తెలిపారు.

ఈ ఘటన పెంజర్ల గ్రామంలో తీవ్ర విషాదాన్ని నింపింది. రుచిత, ఆమె ప్రియుడి సంబంధం గతంలోనూ వివాదాస్పదంగా మారడం, ఇప్పుడు ఈ దారుణానికి దారితీయడం సమాజంలో కుటుంబ గొడవలు, ప్రేమ వ్యవహారాలపై ఉన్న అపనమ్మకాలను బయటపెడుతోంది.

రంగారెడ్డి జిల్లాలో గతంలో కూడా కుటుంబ గొడవలు, పరువు హత్యలు వంటి ఘటనలు నమోదయ్యాయి. 2023లో షాద్‌నగర్‌లో ఒక యువతిని ప్రేమ వ్యవహారం కారణంగా కుటుంబ సభ్యులే హత్య చేసిన ఘటనను ఇది గుర్తుకు తెస్తోంది.

## మృత్యువు ఎలా వస్తుందో ఎవరికి తెలియదు

**అప్పటిదాకా బాగానే ఉన్నా ఆమె...**
**వాటర్ కోసం ఫ్రిజ్ డోర్ తీస్తుండగా షాక్ కొట్టి మహిళ మృతి**
**హైదరాబాద్‌లోని రాజేంద్ర నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఘటన**
**హైదర్‌గూడ ఎర్రబోడకు చెందిన లావణ్య విద్యుదాఘాతంతో మృతి**
**తల్లిని కాపాడటానికి పెద్దకూతురు ప్రయత్నించినా సాధ్యంకాని వైనం**

**హైదరాబాద్ నివాస్ న్యూస్ జూలై 29**

ఫ్రిజ్ డోర్ తీస్తుండగా షాక్ కొట్టి ఓ మహిళ మృతిచెందిన విషాద ఘటన హైదరాబాద్‌లోని రాజేంద్ర నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో సోమవారం చోటుచేసుకుంది. ఎస్ఐ కిశోర్ తెలిపిన వివరాల ప్రకారం... హైదర్‌గూడ ఎర్రబోడకు చెందిన లావణ్య(40)కు ముగ్గురు కూతుళ్లు. భర్త పదేళ్ల కింద మృతిచెందగా, ఇళ్లలో పనిచేస్తూ కుటుంబాన్ని పోషిస్తుంది. గతేడాది పెద్దకూతురుకు పెళ్లి చేసింది. ఆమెకు కుమారుడు పుట్టడంతో పుట్టింట్లోనే ఉంది. నిన్న ఇంట్లోని ఫ్రిజ్ డోర్ తెరిచే సమయంలో లావణ్య విద్యుదాఘాతానికి గురై గట్టిగా కేకలు వేసింది. కాపాడటానికి పెద్దకూతురు ప్రయత్నించినా సాధ్యంకాలేదు. స్థానికుల సహకారంతో తల్లిని హైదర్‌గూడలోని ఓ ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతిచెందినట్టు వైద్యులు తెలిపారు. దీంతో లావణ్య ముగ్గురు కుమార్తెలు కన్నీమున్నీరుగా



విలపించడం అక్కడివారిని కలిచివేసింది.

## కీసర మండలంలోని పిహెచ్సి సెంటర్ ను డిఎం అండ్ హెచ్ ఓ ఉమా గౌరీ తో కలిసి జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు...






మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా జులై, 29 నివాస్ న్యూస్ ప్రతినిధి:-24 గంటలు వైద్య సేవలు అందించే పిహెచ్సి సెంటర్లకి అవసరమైన మౌలిక వసతులు కల్పించాలని మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి అన్నారు మంగళవారం కీసర మండలంలోని పిహెచ్సి సెంటర్ ను డిఎం అండ్ హెచ్ ఓ ఉమా గౌరీ తో కలిసి జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రోజుకు ఎన్ని ఓపి కేసులు ఉంటాయని ఎన్ని ప్రసవాలు జరుగుతాయని మెడికల్ ఆఫీసర్ ను అడిగి తెలుసుకున్నారు వ్యాక్సినేషన్ రోజుకు ఎంతమందికి వేస్తారని అడిగారు ఇంటింటి ఫీవర్ సర్వే నిర్వహిస్తున్నారా అని ఈ ఆసుపత్రి కింద ఎన్ని సబ్ సెంటర్లు ఉన్నాయని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు ల్యాబ్ ను మెడిసన్ రూమ్ నో ఆసుపత్రి పరిసరాలను పరిశీలించారు వర్షం నీరు కురిసి గోడలు నిమ్మ రావడం పరిశీలించిన కలెక్టరు అవసరమైన చర్యలు తీసుకోవాలని ఇంజనీరింగ్ విభాగం వారిని ఆదేశించారు. ఆస్పత్రికి అవసరమైన మరమ్మత్తులు సంబంధించిన ప్రతిపాదన లు తనకు పంపాలని మెడికల్ ఆఫీసర్ కు కలెక్టర్ సూచించారు అనంతరం జవహర్ నవోదయ విద్యాలయ నిర్మాణాలను స్థలాన్ని ఆర్ డి ఓ ఉపేందర్ రెడ్డితో కలిసి కలెక్టర్ పరిశీలించారు ఈ పర్యటనలో కీసర ఎమ్మార్వో అశోక్ మెడికల్ ఆఫీసర్ ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## సింగపూర్ పర్యటనలో ఏపీ సీఎం చంద్రబాబు

**ఆంధ్ర ప్రదేశ్ నివాస్ న్యూస్**

జూలై 29 మూడో రోజు కీలక సమావేశాలు.. ఐటీ, ఎలక్ట్రానిక్స్, ఫిన్‌టెక్ రంగాలపై సీఎం ప్రత్యేక దృష్టి. క్యారియర్, విల్మర్, టీవీఎస్, మురాటా ప్రతినిధులతో చర్చలు. సింగపూర్ అధ్యక్షుడు, మాజీ ప్రధానితో భేటీ కానున్న సీఎం చంద్రబాబు.



## పాఠశాలల్లో పెండింగ్ ఉన్న సివిల్ వర్క్ పనులను వెంటనే పూర్తి చేయాలి : అసిస్టెంట్ కలెక్టర్ సౌరబ్ శర్మ





**నివాస్ న్యూస్ పాల్వంచ**

కొత్తగూడెం జెడ్పీ హెచ్ ఎస్ ఆనందఖని పాఠశాలలో మండల విద్యాధికారులతో, ఇంజనీరింగ్ అధికారులతో జరిగిన సమీక్ష సమావేశం లో అసిస్టెంట్ కలెక్టర్ (ట్రైనీ) సౌరబ్ శర్మ మాట్లాడుతూ.. పెండింగ్ లో ఉన్న సివిల్ పనులను వెంటనే పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని ఇంజనీరింగ్ అధికారులని ఆదేశించారు. ప్రతి పాఠశాలలో ఎఫ్ ఆర్ ఎస్ అటెండెన్స్ తప్పనిసరిగా నమోదు చేయాలన్నారు. మండలంలో ఉన్న జీరో ఎన్రోల్మెంట్ పాఠశాలలను కాంప్లెక్స్ రిసోర్స్ పర్సన్ ల ద్వారా వెంటనే ఇంటింటికి సర్వే నిర్వహించే, వాటిని తెరిచేవిధంగా మండల విద్యాధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. మండల విద్యాధికారులు తమ పరిధిలో పాఠశాలలను వెంటనే విజిట్ చేసి రిపోర్ట్ ను సిద్ధంగా ఉంచి,ప్రతి నెల రివ్యూ మీటింగ్ లో అవి అందించాలన్నారు. ఏ ఐ, ఎ ఎక్స్ ఎల్ లు ఎంపిక చేసిన పాఠశాలల్లో అమలు జరిగేలా చూడాలి.పీఎంశ్రీ పాఠశాలలలో మరియు కెజిబివి పాఠశాలలో అన్ని సౌకర్యాలు ఉండే విధంగా చూసుకోవాలన్నారు.అన్ని ఉన్నత పాఠశాలలో అందుబాటులో ఉన్న డిజిటల్ విద్యా విధానంను విద్యార్థులందరికీ ఉపయోగపడేలా సద్వినియోగ పరచాలన్నారు.టెక్స్ట్ బుక్స్,వర్క్ బుక్స్,నోట్ బుక్స్, యూనిఫార్మ్స్ కు సంబంధించిన రిపోర్టులను ఎప్పటికప్పుడు ఆన్లైన్లో అప్డేట్ చేయాలని సూచించారు.ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి ఎం. వెంకటేశ్వర చారి,జిల్లా విద్యాశాఖ కోఆర్డినేటర్లు ఏ.నాగరాజశేఖర్,యస్. కె. సైదులు,ఎన్.సతీష్ కుమార్, జె.అన్నామని,మండల విద్యాధికారులు,ఇంజనీరింగ్ విభాగం అధికారులు నాగేశ్వరా చారి,ఇతర ఇంజనీర్ లు తదితరులు పాల్గొన్నారు.

## పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి





**వరంగల్ నివాస్ న్యూస్ ప్రతినిధి జులై 29**

గీసుగోండ మండలం కొమ్మల శ్రీ లక్ష్మినర్సింహా స్వామి గుడి.ఆర్చి గేట్ నుండి గుట్ట వరకు నిర్మించనున్న డబుల్ రోడ్డు పనులకు.కోటి 45 లక్షలు కొమ్మల ఆర్చ్ వద్ద మరియు బొడ్డుచింతలపల్లి నుండి నాగయ్యపల్లి వరకు ఒక కోటి 93 లక్షలు రూపాయలు ఆలాగే.బొడ్డుచింతలపల్లి నుండి బాలయ్యపల్లి వరకు కోటి యాభై లక్షలు నిర్మించనున్న బీటి రోడ్డు పనులకు బొడ్డు చింతలపల్లి గ్రామంలో పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...గత ప్రభుత్వ పాలకుల చేతుల్లో గ్రామాల్లో అభివృద్ధి నిరాదరణకు, నిర్లక్ష్యానికి గురైన గ్రామాలు నేడు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ పాలనలో వేగంగా అభివృద్ధి చెందుతున్నాయని అన్నారు.రాబోయే రోజుల్లో ప్రజలందరి సహకారంతో నియోజకవర్గంలోని గ్రామాలు మరింత అభివృద్ధి అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తామన్నారు.ఈ కార్యక్రమంలో అధికారులు ,ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## ఏపీ కానిస్టేబుల్ పరీక్ష ఫలితాలు రేపటికి వాయిదా.




**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ జూలై 29**

తుది జాబితాను మరోసారి పరిశీలించనున్న బోర్డు. రేపు పరీక్ష ఫలితాలు విడుదల చేయనున్న హోంమంత్రి వంగలపూడి అనిత.

## ప్రకృతి హరిత దీక్షుడు చిరంజీవి మహమ్మద్.అఫాన్ జైదీ ని అభినందించిన మోడర్న్ ఇఖ్రా స్కూల్ కరస్పాండెంట్ అబ్దుల్.బాసిద్




**నివాస్ న్యూస్ కొత్తగూడెం**

2023వ సంవత్సరం తన రెండు సంవత్సరముల వయస్సు నుండి మొక్కలు నాటుతూ వివిధ శుభ కార్యక్రమాలలో మొక్కలని బహుమతిగా అందిస్తూ..బొకే బదులుగా పచ్చని మొక్కలతో ప్రముఖులకి శుభాకాంక్షలు తెలుపుతూ,తన ఇంటి ఆవరణలో చెట్ల కింద పడ్డ గింజలని మరియు ఇరుగుపొరుగు వారి నుండి వివిధ రకాల పండ్ల కూరగాయ గింజలను సేకరించి నాటుతూ,అందరూ కాటన్ బ్యాగ్స్ వాడాలని ప్రచారం చేస్తూ, అందరూ స్టీల్ బాటిల్స్ మరియు ప్రకృతి సంబందిత బాటిల్స్ లోనే నీరు తాగాలని ప్రచారం చేస్తున్న ప్రకృతి హరిత దీక్షుడు ప్రకృతి ప్రేమికుడు చిరంజీవి మహమ్మద్.అఫాన్ జైదీ. ఈ సందర్భంగా మోడర్న్ ఇఖ్రా స్కూల్ ఫౌండర్, కరస్పాండెంట్ అబ్దుల్.భాసిద్ కు తను సేకరించిన గింజలను మరియు మొక్కలను కాటన్ బ్యాగులను వారికి అందజేసి ఆశీర్వాదం తీసుకున్నాడు, చిరు ప్రాయంలోనే మొక్కల పై మమకారం పెంచుకొని పర్యావరణ పరిరక్షణ కొరకు మొక్కలు నాటుతూ కృషి చేస్తున్న సందర్భంగా జైదీ నీ అభినందించారు.ఆయనను ఆదర్శంగా తీసుకొని ఖాళీ సమయంలో తల్లిదండ్రుల సమక్షంలో ప్రతి ఒక్క చిన్నారి కూడా ఈ విధంగా ప్రకృతి సేవకులుగా చేయాలని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రతీ రోజూ ఏదైనా ఒక మొక్క నాటుతూ భారతదేశ ప్రధాని నరేంద్ర మోడీ చే ప్రశంసలు అందుకున్న కె ఎన్ రాజశేఖర్, ప్రకృతి ప్రేమికుడు,ప్రకృతి హరిత దీక్ష వ్యవస్థాపకులు మరియు ముస్తఫా పర్వీన్ తదితరులు పాల్గొనీ ఈ చిన్నోడినీ అభినందించారు.


## ఆయన కోసం ఎంతసేపు ఆగాలి అంటూ అలిగి వెళ్లిపోయిన కోమటిరెడ్డి



**హైదరాబాద్ నివాస్ న్యూస్ జూలై 29**

బేగంపేట ఎయిర్పోర్ట్లో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిపై, మంత్రి కోమటిరెడ్డి ఆగ్రహం నాగార్జున సాగర్ డ్యాం గేట్లు ఎత్తడానికి బేగంపేట్ ఎయిర్పోర్ట్ నుంచి హెలికాప్టర్లో సాగర్ వెళ్లాల్సిన మంత్రులు ఉత్తమ్, కోమటిరెడ్డి, జిల్లా ఇంచార్జ్ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ షెడ్యూల్ ప్రకారం ఉదయం 9 గంటలకే బేగంపేట ఎయిర్పోర్ట్కు చేరుకున్న మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, అడ్లూరి లక్ష్మణ్.. 10 గంటల వరకు రాని ఇరిగేషన్ మంత్రి ఉత్తమ్ తమను ఉదయం 9 గంటలకే ఎయిర్పోర్ట్కు రావాలని చెప్పి, ఉత్తమ్ 10 గంటల వరకు రాలేదని కోమటిరెడ్డి తీవ్ర ఆగ్రహం బేగంపేట ఎయిర్పోర్ట్ నుండి అలిగి వెళ్లిపోయిన మంత్రి కోమటిరెడ్డి మంత్రి కోమటిరెడ్డి లేకుండానే నాగార్జున సాగర్కు హెలికాప్టర్లో బయలుదేరిన మంత్రులు ఉత్తమ్, లక్ష్మణ్

## ఏపీలో ఇళ్లకు విద్యుత్ స్మార్ట్ మీటర్ల పై ప్రభుత్వం కీలక నిర్ణయం




**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ జూలై 29**

ఏపీలో ఇళ్లకు విద్యుత్ స్మార్ట్ మీటర్లు బిగించేందుకు ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలపై ఆందోళన వ్యక్తమవుతోంది. స్మార్ట్ మీటర్ల బిగింపుతో ఎక్కువ బిల్లులు వచ్చే అవకాశం ఉందని, వాడినా వాడకపోయినా బిల్లులు పడతాయనే భావన సాధారణ ప్రజల్లో ఉంది. ఈ నేపథ్యంలో స్మార్ట్ మీటర్లు బిగించేందుకు ఇళ్లకు వస్తున్న విద్యుత్ శాఖ సిబ్బందిని పలు చోట్ల అడ్డుకుంటున్న ఘటనలు చోటు చేసుకుంటున్నాయి. ఈ నేపథ్యంలో ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. విశాఖపట్నంలో విద్యుత్ శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించిన మంత్రి గొట్టిపాటి రవి కుమార్ కీలక ఆదేశాలు ఇచ్చారు. ప్రజల అంగీకారం లేకుండా స్మార్ట్ మీటర్లు బిగించవద్దని మంత్రి గొట్టిపాటి ఆదేశించారు. పారిశ్రామిక, వ్యాపార సంస్థలకు మాత్రమే స్మార్ట్ మీటర్లు బిగించాలని సూచించారు. వ్యవసాయానికి స్మార్ట్ మీటర్లు బిగించేది లేదని కూడా మరోసారి స్పష్టం చేశారు. స్మార్ట్ మీటర్లపై సోషల్ మీడియాలో కొందరు లేనిపోని అపోహలు సృష్టిస్తున్నారని, స్మార్ట్ మీటర్ల పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలని అధికారుల్ని మంత్రి గొట్టిపాటి ఆదేశించారు.

## మంత్రి కొల్లు రవీంద్ర కు ఘన స్వాగతం పలికిన కావలి ఎమ్మెల్యే,టీడీపి నాయకులు

తుమ్మల పెంట గ్రామంలో సముద్రాన్ని తలపించిన జన ప్రభంజనం
తుమ్మల పెంటలో పండగ వాతావరణం.టిడిపిలో ఫుల్ జోష్
కావలి టిడిపి కావ్య కృష్ణారెడ్డి అడ్డా
పండగ వాతావరణం లో కొనసాగుతున్న సుపరిపాలనలో
తొలి అడుగు డోర్ టు డోర్ కార్యక్రమం





**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ జూలై 29**

కావలి మండలం తుమ్మలపెంట గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సుపరిపాలనలో తొలి అడుగు డోర్ టు డోర్ కార్యక్రమానికి రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి, ఎమ్మెల్సీ బీద రవిచంద్రలతో కలిసి మంత్రి డోర్ టు డోర్ తిరిగారు. ఏడాది పాలనపై ప్రజల అభిప్రాయాలను సేకరించారు.నసుపరిపాలన కరపత్రాలను ప్రజలకు అందజేశారు. అనంతరం పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు...కావలి మండలం తుమ్మలపెంట గ్రామం పట్టపుపాలెం లో MGNREGS కింద 42.6 లక్షల వ్యయంతో అంతర్గత సీసీ రోడ్డు నిర్మాణానికి పనులు ప్రారంభిస్తున్న రాష్ట్ర గనులు మరియు భూగర్భ మనరులు మరియు ఎక్సైజ్ శాఖ మాత్యులు కొల్లు రవీంద్ర, స్థానిక శాసనసభ్యులు దగుమాటి వెంకట కృష్ణారెడ్డి,శాసనమండలి సభ్యులు బీద రవిచంద్ర...తదితరులు..

## 1830 లబ్ధిదారులకు కొత్త రేషన్ కార్డుల పంపిణీ. చేసిన మంత్రి వాకిటి శ్రీహరి, ఎమ్మెల్యే పర్ణిక రెడ్డి జిల్లా కలెక్టర్. సిక్తా పట్నాయక్

**నివాస్ న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా.**

ప్రజా ప్రభుత్వంలో నిరుపేదలకు న్యాయమైన రేషన్ హక్కు – మంత్రి వాకిటి శ్రీహరి 450 కోట్ల ఎత్తిపోతల పథకంతో పచ్చగా మారుతున్న మక్తల్, నారాయణపేట ప్రాంతాలు నారాయణపేట పట్టణ కేంద్రంలోని ఎస్ ఆర్ గార్డెన్ ఫంక్షన్ హాల్ లో జరిగిన కార్యక్రమంలో 1830 లబ్ధిదారులకు కొత్త రేషన్ కార్డులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర పశుసంవర్ధక, డైరీ అభివృద్ధి, క్రీడలు, యువజన సేవలు మరియు మత్స్యశాఖ మంత్రి డా. వాకిటి శ్రీహరి నారాయణపేట శాసనసభ్యులు డా. చిట్టెం పర్ణిక రెడ్డి హాజరై, లబ్ధిదారులకు స్వయంగా కార్డులను అందజేశారు. ఈ కార్యక్రమంలో నారాయణపేట జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, లబ్ధిదారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మంత్రి వాకిటి శ్రీహరి మాట్లాడుతూ

ప్రతి అర్హ కుటుంబానికి న్యాయమైన రేషన్ సదుపాయం అందించడమే ప్రభుత్వ ధ్యేయం. అందుకే రాష్ట్రవ్యాప్తంగా కొత్త రేషన్ కార్డుల పంపిణీ జరుగుతోంది. గత ప్రభుత్వంలో రేషన్ కార్డుల మంజూరులో తీవ్ర నిర్లక్ష్యం జరిగింది. కానీ



ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం అందరికీ న్యాయమైన విధంగా కార్డులు మంజూరు చేస్తోంది. అలాగే, మంత్రి మక్తల్, నారాయణపేట, కొడంగల్ ఎత్తిపోతల పథకాన్ని ప్రస్తావిస్తూ ఈ ప్రాజెక్టుకు రాష్ట్ర ప్రభుత్వం దాదాపు ?450 కోట్లు వెచ్చిస్తోంది. దీని వల్ల వేల ఎకరాల భూములు సాగునీటి క్రిందకు వచ్చి పచ్చని పంటలతో సస్యశ్యామలం అవుతాయి, అని వివరించారు.

## బీజేపీ నా ఇల్లు రా అంటే మళ్లీ బీజేపీలో చేరుతా

**హైదరాబాద్ నివాస్ న్యూస్ జూలై 29**

నేను వేరే పార్టీలో చేరను నాకు వేరే పార్టీలు సెట్ అవ్వవు బీజేపీ పార్టీకి మాత్రమే రాజీనామా చేశా.. ఎమ్మెల్యే పదవికి చేయలేదు ఇంకో మూడేళ్లు నేనే ఎమ్మెల్యేను.. నా పదవికి రాజీనామా చేయను కొన్ని నా తప్పులు జరిగాయి.. సోషల్ మీడియా మరికొన్ని తప్పుడు ప్రచారం చేశారు రాజాసింగ్ లీక్ ఇస్తున్నారని నా మీద మా వాళ్లే కొందరు ఫిర్యాదు చేశారు.. అందుకే నన్ను పార్టీ నుండి సస్పెండ్ చేశారు మా పెద్దలు పిలిస్తే ఢిల్లీకి వెళ్లి జరిగింది అంతా చెప్తా.. రా అంటే పార్టీలో చేరుతా గతంలో కూడా 14 నెలలు పార్టీ నుండి సస్పెండ్ అయ్యాను.. నా శత్రువులు మా పార్టీలోనే ఉన్నారు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కాంగ్రెస్లో చేరారు.. అక్కడ ఉపఎన్నిక రానిది



గోషామహల్లో ఎలా వస్తది – రాజాసింగ్

## రూ.21 కోట్లతో అభివృద్ధి పనులు



**నివాస్ న్యూస్ ప్రతినిధి**

గుంటూరు : గుంటూరు నగరంలో రూ.21 కోట్లతో వివిధ డివిజన్లలో అభివృద్ధి పనులకు స్థాయిసంఘం ఆమోదం తెలిపింది. స్థాయి సంఘర అధ్యక్షులు, నగర మేయర్ కోవెలమూడి రవీంద్ర అధ్యక్షతన జిఎంసి ప్రధాన కార్యాలయంలో నగర కమిషనర్తో కలిసి స్థాయి సంఘం సమావేశం మంగళవారం నిర్వహించారు.

వివిధ డివిజన్ల ప్రజాప్రతినిధులు, నగర పాలక సంస్థ అధికారులు ప్రతిపాదించిన 63 అంశాలకు సంబంధించిన అభివృద్ధి పనులను స్థాయిసంఘ సభ్యులు, విభాగాధిపతులతో చర్చించి, ఆమోదం తెలిపారు. మేయర్ మాట్లాడుతూ జిఎంసి ఆదాయం పెంపొందించటానికి నగర పాలకసంస్థ షాపింగ్ కాంప్లెక్స్లలో ఖాళీలు ఉన్న వాటికి బహిరంగవేలం నిర్వహించి, షాపులను కేటాయించినట్లు చెప్పారు. వార్డుల్లో అభివృద్ధి పనులు, ప్రభుత్వ కార్యక్రమాల్లో ప్రొటోకాల్ ప్రకారం స్థానిక కార్పొరేటర్లకు ముందస్తు సమాచారం అందించి ఆహ్వానించాలని చెప్పారు. మౌలిక వసతుల కల్పనే లక్ష్యంగా అభివృద్ధి పనులను పార్టీలకతీతంగా చేపడుతున్నామన్నారు. నగరంలోని శివారు ప్రాంతాల్లో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేస్తున్నామన్నారు. విలీన గ్రామాల్లోనూ సిసి డ్రెయిన్లు, రోడ్ల నిర్మాణానికి ప్రత్యేక ఆమోదం తెలిపామన్నారు. సమావేశంలో స్థాయి సంఘ సభ్యులు ఈరంటి వరప్రసాద్, షేక్ మీరావలి, దాసరి లక్ష్మి దుర్గ, ముప్పవరపు భారతి,

సెక్రటరీ బి.శ్రీనివాసరావు, డిప్యూటీ కమిషనర్ డి.శ్రీనివాసరావు, ఎస్ఈ నాగమల్లేశ్వరరావు, జిఎంసి విభాగాధిపతులు పాల్గొన్నారు.

## పొగాకు కొనుగోలు కేంద్రం కోసం ఎమ్మెల్యేకు వినతి

పెదనందిపాడు : పొగాకు కొనుగోలు కేంద్రాన్ని పెదనందిపాడులోనూ ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే బి.రామాంజనేయులుకు మాజీ ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు ఆధ్వర్యంలో రైతుసంఘం జిల్లా ఉపాధ్యక్షులు పాశం రామారావు, నాయకులు కె.వెంకటశివరావు, డి.రమేష్బాబు, ఎం.వెంకటే శ్వర్లు, జె.రామారావు, ఎన్.రాజేంద్ర మంగళవారం వినతిపత్రం ఇచ్చారు. మండలంలోని 17 గ్రామాల్లో పొగాకు సాగు చేశారని, పొగాకును అమ్ముకో వడానికి గుంటూరు తీసుకువెళ్లడానికి రైతులకు రవాణా ఛార్జీలు అధికమ వుతున్నాయని చెప్పారు. మండలంలో 70 శాతం పొగాకు ఇంకా రైతుల వద్దే ఉందని, కొనుగోలు కేంద్రాన్ని సత్వరం ఏర్పాటు చేసి కొనుగోళ్లను వేగవంతం చేయాలని, క్వింటాళ్కు రూ.12 వేల ధర ఇవ్వాలని కోరారు.

# అన్నదాత సుఖీభవ పథకానికి 46.64 లక్షల రైతులు అర్హులు



**ఆంధ్ర ప్రదేశ్ నివాస్ న్యూస్ జూలై 29**

ఆంధ్రప్రదేశ్ అన్నదాత సుఖీభవ పథకానికి 46.64 లక్షల రైతు కుటుంబాలను రాష్ట్ర ప్రభుత్వం అర్హులుగా గుర్తించారు. వీరిలో 46.20 లక్షల కుటుంబాల్లోని రైతులకు ఈ-కేవైసీ పూర్తి చేశారు. ఇంకా 40,346 మందికి ఈ-కేవైసీ పూర్తి చేయాల్సి ఉంది. కార్డుల జారీ ప్రక్రియ పూర్తయ్యాక కౌలు రైతుల ఖాతాల్లో ఒకేసారి మొదటి, రెండో విడత నిధులను కలిపి జమ చేస్తారు. కాగా, ఆగస్టు 2న రైతుల ఖాతాల్లో రూ.7 వేలు జమ చేయనున్నారు.

# సింగపూర్ లో నైపుణ్యాభివృద్ధిపై జరిగిన వర్క్ షాప్ లో పాల్గొన్న మంత్రి నారా లోకేష్.

**నైపుణ్యాలను సామర్థ్యాలుగా మార్చే విద్య జీవితాంతం ఉపయోగపడుతుంది. భవిష్యత్ అవసరాలకు తగినట్లు నైపుణ్యాలతో ఏపీ యువతను సిద్ధం చేస్తున్నాం. వేగవంతమైన ట్రాన్స్‌ఫర్మేషన్ కోసం సింగపూర్ తో కలిసి పనిచేస్తాం.**



**ఆంధ్ర ప్రదేశ్ నివాస్ న్యూస్ జూలై 29**

ఏపీలోని వర్సిటీల్లో నైపుణ్యాభివృద్ధి కోర్సులను ప్రవేశపెడుతున్నాం విద్యా నైపుణ్యంతోపాటు పరిశ్రమల అవసరాలకు సిద్ధంగా ఉండేలా తయారుచేస్తున్నాం మంత్రి నారా లోకేష్


# ఏపీలో త్వరలో కొత్త రేషన్‌కార్డులు



**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ జూలై 29**

QR కోడ్‌లతో డిజిటల్ రేషన్‌కార్డులు-నాదెండ్ల.. ఆగస్టు 25 నుంచి కొత్త రేషన్ కార్డులు ఇస్తాం. కొత్త రేషన్‌కార్డులపై రాజకీయ నేతల ఫొటోలు ఉండవు. డెబిట్ కార్డుల తరహాలో కొత్త రేషన్ కార్డులు ఐదేళ్లలోపు, 80 ఏళ్లు దాటినవారికి ఈకేవైసీ అవసరంలేదు.. ప్రతినెల 1వ తేదీ నుంచి 15వ తేదీ వరకు రేషన్ పంపిణీ. 25నుంచి 30వ తేదీ వరకు వృద్ధులకు రేషన్ డోర్ డెలివరీ -మంత్రి నాదెండ్ల మనోహర్

# ఉత్తరాంధ్రలో 2 సి వి జి ప్లాంట్ల నిర్మాణం



**అమరావతి నివాస్ న్యూస్ జూలై 29**

ఏపిలో ఉత్తరాంధ్రలో రెండు కంప్రెస్డ్ బయో గ్యాస్ (సి బి జి) ప్లాంట్ల ఏర్పాటుకు ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. విజయనగరం జిల్లా వంగర మండలం అరసాడలో 20TPD (టన్స్ పర్ డే) సామర్థ్యంతో పీవీఎస్ గ్రూప్, శ్రీకాకుళం జిల్లా జి.సగడాం మండలం శాంతవురిటిలో రామ్మోహన్ ఇండస్ట్రీస్ 15TPD సామర్థ్యంతో ప్లాంట్ ఏర్పాటు చేయనుంది. అలాగే నంద్యాల జిల్లా అవుకు వద్ద 800 MW సామర్థ్యంతో ఆర్.వి.ఆర్ ప్రాజెక్ట్స్ సంస్థ పంప్డ్ స్టోరేజ్ పవర్ ప్రాజెక్టును నిర్మించనుంది.

# పీఏసీ సమావేశంలో జగన్ కీలక వ్యాఖ్యలు





**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ జూలై 29**

ప్రభుత్వ వేధింపులపై ప్రత్యేక యాప్ తెస్తున్నాం వైసీపీ కార్యకర్తలను ఎవ్వరు వేధించినా.. ఆధారాలు యాప్‌లో అప్‌లోడ్ చేయొచ్చు పార్టీ డిజిటల్ లైబ్రరీలో అన్నీ సేవ్ చేస్తాం-జగన్ అధికారంలోకి రాగానే డిజిటల్ లైబ్రరీ ఓపెన్ చేస్తాం అందరికీ సినిమా చూపిస్తాం-జగన్ వడ్డీతో సహా తిరిగి చెల్లిస్తాం-జగన్

# ఎస్ బి ఐ బ్యాంకులో భారీ దోపిడీ




**సత్యసాయి జిల్లా నివాస్ న్యూస్ జూలై 29**

శ్రీసత్యసాయి జిల్లాలోని తూముకుంట పారిశ్రామికవాడలో ఎస్బీఐ బ్యాంకులో ఆదివారం రాత్రి దుండగులు భారీ దోపిడీ చేశారు.కిటికీ కోసి లోనికి వెళ్లి సీసీ కెమెరా వైర్లు కట్ చేసి, లాకర్ తాళాలు విరిచి రూ.38 లక్షలు, 10 కేజీల బంగారం ఎత్తుకెళ్లారు. సోమవారం ఉదయం ఘటన బయటపడగా, డిసిపిమహేశ్, ఎస్ ఐఅబ్దుల్ కరీం ఆధారాలు సేకరించారు.

# నేడు ఉచిత బస్సు ప్రయాణం విధివిధానాలపై సమీక్ష.



ఉచిత బస్సు ప్రయాణం విధివిధానాలపై మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, ఆర్టీసీ ఎండీ సమీక్ష. ఆగస్టు 15 నుంచి అమలు కానున్న ఉచిత బస్సు ప్రయాణం విధివిధానాలపై సమీక్ష. సమీక్షలో పాల్గొననున్న రాయలసీమ ఉమ్మడి జిల్లాల్లోని అధికారులు, డిపో మేనేజర్లు.

# "వచ్చే నెల 10న కడియపులంక సర్పంచ్ ఎన్నికలు"




**నివాస్ న్యూస్ ప్రతినిధి**

కడియం (తూర్పు గోదావరి) : మండలంలోని కడియపులంక గ్రామ పంచాయతీ సర్పంచ్ ఎన్నికలు ఆగస్టు 10 న జరగనున్నాయి. ఇందుకు సంబంధించి రాష్ట్ర ఎన్నికల కమిషనర్ నీలం సాహ్ని సోమవారం ఎన్నికల షెడ్యూల్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ నెల 30 నుంచి ఆగస్టు 1వ తేదీ వరకు నామినేషన్లు సేకరిస్తారు, ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు నామినేషన్లు స్వీకరణ చేపడతారు. 2వ తేదీన నామినేషన్లు పరిశీలన జరుగుతుంది. 3వ తేదీన నామినేషన్ల దారుల తుది జాబితా ప్రకటిస్తారు , 5వ తేదీ మధ్యాహ్నం మూడు గంటలలోపు నామినేషన్లు ఉపసంహరణ గడువు ఉంటుంది. అదే రోజు మూడు గంటల తర్వాత అభ్యర్థుల తుది జాబితా, ఎన్నికల గుర్తులు ప్రకటిస్తారు. 10వ తేదీ ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 1 వరకు ఓట్ల ఎన్నికలు జరుగుతాయి. అదే రోజు మధ్యాహ్నం రెండు గంటల నుంచి కౌంటింగ్ మొదలవుతుంది, అనంతరం ఫలితాలు వెల్లడిస్తారు.

"సర్పంచ్ మృతితో ఎన్నికలు"

కడియపులంక సర్పంచ్ మార్గాని అమ్మాణి 2023 మే 20న గుండెపోటుతో మృతి చెందారు. అప్పటినుండి ఉప సర్పంచ్ పాతంశెట్టి రాంజీ ఇంచార్జ్ సర్పంచ్ గా వ్యవహారిస్తున్నారు.

# జీఎస్.టి on యూపీఐ రూ.2వేలకు పైగా యూపీఐ పేమెంట్లపై జీఎస్టీ..? క్లారిటీ ఇచ్చిన కేంద్ర ప్రభుత్వం

ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ జూలై 29యూపీఐ (యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్) ద్వారా డైలీ కోట్లాది రూపాయల లావాదేవిలు జరుగుతున్నాయి.. ప్రపంచంలోనే అత్యధికంగా యూపీఐ పేమెంట్లు చేసే దేశంగా భారత్ అగ్రస్థానంలో కొనసాగుతోంది.. అయితే.. ఇప్పటివరకు యూపీఐ పేమెంట్స్‌కు ఆర్బీఐ ఎటువంటి ఛార్జీలు విధించడం లేదు. గతంలో యూపీఐ పేమెంట్స్‌కు ఛార్జీలు వేస్తారని ప్రచారం జరిగినా.. అటువంటిది ఏమి లేదని కేంద్రప్రభుత్వం క్లారిటీ ఇచ్చింది.. ఈ తరుణంలోనే.. ఆర్బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా యూపీఐ పేమెంట్స్ పై కీలక వ్యాఖ్యలు చేశారు. యూపీఐ ద్వారా పూర్తిగా ఉచిత డిజిటల్ లావాదేవీల శకం శాశ్వతంగా ఉండకపోవచ్చంటూ పేర్కొన్నారు. డిజిటల్ చెల్లింపుల మౌలిక సదుపాయాలను కొనసాగించాలంటే ఎవరోఒకరు ఖర్చును భరించాల్సి ఉంటుందని.. దీంతో ఉచిత యూపీఐ లావాదేవీలు శాశ్వతంగా ఉండవని ఆర్బీఐ గవర్నర్ వ్యాఖ్యానించారు. ఇటీవల, RBI గవర్నర్ సంజయ్ మల్హోత్రా UPI లావాదేవీలపై ఛార్జీలు విధించడం గురించి మాట్లాడంతో.. రాబోయే కాలంలో, ప్రభుత్వం అలాంటి లావాదేవీలపై ఛార్జీలు విధించవచ్చని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. సోషల్ మీడియాతోపాటు.. కొన్ని మీడియా నివేదికలు కూడా ప్రభుత్వం రూ.2000 కంటే ఎక్కువ UPI లావాదేవీలపై GST విధించాలని యోచిస్తోందని ప్రసారం చేశాయి. దీనిపై కేంద్రం స్పందించి క్లారిటీ ఇచ్చింది.. దీంతోపాటు.. ఇటీవల, కేంద్ర ప్రభుత్వం రూ.2000 కంటే ఎక్కువ లావాదేవీలపై GST విధించాలని యోచిస్తోందా..? అని రాజ్యసభలో




అడిగిన ప్రశ్నకు కేంద్ర మంత్రి పంకజ్ చౌదరి సమాధానం ఇచ్చారు.

జీఎస్టీ విధించే ఉద్దేశం లేదు..

వర్షాకాల సమావేశాల సందర్భంగా రాజ్యసభలో అడిగిన ఒక ప్రశ్నకు ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరి సమాధానమిస్తూ.. రూ.2,000 కంటే ఎక్కువ విలువైన UPI లావాదేవీలపై GST విధించే ఉద్దేశ్యం ప్రభుత్వానికి లేదని స్పష్టం చేశారు. తన సమాధానంతో, ఆర్థిక మంత్రిత్వ శాఖ రూ.2,000 కంటే ఎక్కువ విలువైన UPI లావాదేవీలపై GST విధించాలని యోచిస్తోందనే ఊహాగానాలను ఆయన తోసిపుచ్చారు.

రూ. 2000 కంటే ఎక్కువ UPI లావాదేవీలపై జీఎస్టీ విధించాలని జీఎస్టీ కౌన్సిల్ ఎటువంటి సిఫార్సు చేయలేదని పంకజ్ చౌదరి అన్నారు. జీఎస్టీ కౌన్సిల్ సిఫార్సు ఆధారంగా జీఎస్టీ రేట్లు, మినహాయింపులు నిర్ణయించబడతాయని కూడా ఆయన అన్నారు. జీఎస్టీ కౌన్సిల్ ఒక రాజ్యాంగ సంస్థ.. ఇందులో కేంద్రం, రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల (యూటీలు) సభ్యులు ఉంటారు.

ఆదాయంలో ఎలాంటి తగ్గుదల లేదు..

ప్రస్తుతానికి కేంద్ర ప్రభుత్వం ఆదాయంలో ఎలాంటి తగ్గుదలకు భయపడటం లేదని ఆర్థిక శాఖ సహాయ మంత్రి అన్నారు. 2025-26 బడ్జెట్ అంచనా లక్ష్యాన్ని సాధించడమే దీని లక్ష్యం. 2025-26 సంవత్సరానికి ఆర్థిక లోటు దాదాపు రూ. 15.69 లక్షల కోట్లుగా అంచనా వేయబడింది. ఇది జిడిపిలో 4.4 శాతం ఉంటుందన్నారు.

దీనితో పాటు, చౌదరి ప్రభుత్వ బ్యాంకుల్లోని ఉద్యోగుల పరిస్థితి గురించి అడిగిన ప్రశ్నకు సమాధానంగా.. మార్చి 31, 2025 నాటికి 96 శాతం మంది ఉద్యోగులు వారి వాణిజ్య అవసరాలకు అనుగుణంగా ఉన్నారని అన్నారు. 'పదవీ విరమణ, కొన్ని ఆకస్మిక రాజీనామాలు వంటి ఇతర కారణాల వల్ల ఉద్యోగుల సంఖ్యలో స్వల్ప తగ్గుదల ఉంది. గత ఐదు సంవత్సరాలలో, బ్యాంకులు 1,48,687 మంది ఉద్యోగులను నియమించుకున్నాయి. ఇప్పుడు 2025-26 ఆర్థిక సంవత్సరానికి 48,570 మంది ఉద్యోగుల నియామకం జరుగుతోందన్నారు.

# సాకి చెరువు కట్ట పైకి మహనీయులవిగ్రహాలు పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి





**పటాన్చెరు నివాస్ న్యూస్ జులై 29**

జాతీయ రహదారి విస్తరణలో భాగంగా పటాన్చెరు డివిజన్ పరిధిలోని రహదారికి ఇరువైపులా ఉన్న మహనీయుల విగ్రహాలను సాకి చెరువు కట్ట పైన ఏర్పాటు చేయబోతున్నట్లు పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. మంగళవారం సాయంత్రం జాతీయ రహదారుల సంస్థ అధికారులతో కలిసి జాతీయ రహదారి విస్తరణ పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మియాపూర్ నుండి సంగారెడ్డి వరకు చేపడుతున్న జాతీయ రహదారి విస్తరణ మూలంగా రామచంద్రపురం తో పాటు పటాన్చెరు డివిజన్ పరిధిలోని రహదారి సమీపంలో గల మహనీయుల విగ్రహాలు వేరే చోటికి తరలించాల్సి వస్తుందని తెలిపారు. ప్రధానంగా పటాన్చెరు డివిజన్ పరిధిలోని మహాత్మా బసవేశ్వరుడి విగ్రహం, ప్రజా గాయకుడు గద్దర్, స్వామి వివేకానంద, కొండ లక్ష్మణ్ బాపూజీ, తెలంగాణ అమరవీరుల స్థూపం, చాకలి ఐలమ్మ, రాణా ప్రతాప్, సర్వాయి పాపన్న, చత్రపతి శివాజీ విగ్రహాలను సాకి చెరువు కట్టపై ఏర్పాటు చేయబోతున్నట్లు తెలిపారు. రామచంద్రాపురం డివిజన్ పరిధిలోని మహాత్మ గాంధీ విగ్రహాన్ని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలోకి, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ఇక్రిశాట్ పక్కన, చాచా నెహ్రూ విగ్రహాన్ని ఐబి సమీపంలోకి తరలించనున్నట్లు తెలిపారు. రహదారి విస్తరణలో ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా త్వరితగతిన పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జాతీయ రహదారుల సంస్థ డి ఈ రామకృష్ణ పాల్గొన్నారు.

# స్నేహం అంటే ప్రాణం ... చిన్ననాటి మిత్రుని ఇంటికి డిప్యూటీ సీఎం



**వికారాబాద్ జిల్లా నివాస్ న్యూస్ జూలై 29**

స్నేహమంటే ప్రాణమిచ్చే మనిషి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అని మరోసారి రుజువయింది. మంగళవారం వికారాబాద్ జిల్లా తాండూరు నియోజకవర్గ పర్యటన క్రమంలో యాలాల మండలము జుంటుపల్లి గ్రామంలోని డాక్టర్ రవీందర్ రెడ్డి కుటుంబంతో ప్రత్యేకంగా భేటీ అయ్యారు. తన వెంట ఉన్న ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీ లందరినీ కొద్దిసేపు పక్కన పెట్టి చిన్ననాటి మిత్రుని కుటుంబ సభ్యులందరితో ప్రశాంతంగా గడిపారు. కుటుంబ సభ్యుల యోగక్షేమాలు పేరుపేరునా ఆరా తీశారు. చిన్ననాటి మధుర జ్ఞాపకాలను నెమరవేసుకున్నారు.

డిప్యూటీ సీఎం స్థాయికి ఎదిగినప్పటికీ చిన్ననాటి బంధాన్ని గుర్తుచేసుకొని మరి ఇంటికి రావడమే కాదు ప్రజా ప్రతినిధులు అందరినీ పక్కనపెట్టి ప్రత్యేకంగా సమయం కేటాయించి యోగక్షేమాలు ఆరా తీయడం తో డాక్టర్ రవీందర్ రెడ్డి కుటుంబ సభ్యుల కళ్లలో ఆనంద భాష్పాలు కనిపించాయి. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క రవీందర్ రెడ్డి ఇంట్లోని ప్రతి గదిని పరిశీలించి చదువుకున్న నాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు.

డాక్టర్ రవీందర్ రెడ్డి కుటుంబం ఆధ్వర్యంలో కొనసాగుతున్న స్థానిక సీతారామ చంద్రస్వామి దేవాలయ అభివృద్ధికి చేపట్టాల్సిన పనులను రవీందర్ రెడ్డి కుటుంబ సభ్యులు డిప్యూటీ సీఎం వివరించగా ఆయన వెంటనే సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

# ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్ఫూర్తితో పి ఫోర్ లో భాగంగా సొసైటీ చైర్మన్ ఏటుకూరి రత్న కుమార్ ఆరుగురు పిల్లలను దత్తత తీసుకున్నారు




పెదకూరపాడు నివాస్ న్యూస్ ప్రతినిధి పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ ప్రోత్సాహంతో పి–4 కార్యక్రమం లో భాగంగా, ఆరుగురు విద్యార్థులను దత్తత తీసుకొని వారి భవిష్యత్తుకు మద్దతుగా నిలిచిన తాళ్లూరు సొసైటీ చైర్‌పర్సన్ ఏటుకూరి రత్న కుమార్ జలాల్పురం గ్రామానికి చెందిన శిరీష, నీలిమ పెదకూరపాడు గ్రామానికి చెందిన సుష్మ, మణికంఠ కంభంపాడు గ్రామానికి చెందిన ప్రదీప్, హర్షవర్ధన్ లను తీసుకున్న రత్నకుమార్ పి,– 4కార్యక్రమంలోభాగంగా దత్తత తీసుకోవడం విద్యార్థుల జీవితాల్లో కొత్త ఆశను నింపుతోందన్న ఎమ్మెల్యే

ఇలాంటి వారి స్ఫూర్తితో మరికొంత మంది విద్యార్థులను దత్తత తీసుకుని వారి భవిష్యత్తుకు అండగా నిలిచినప్పుడే ముఖ్యమంత్రి చంద్రబాబు ఆశయం నెరవేరుతుందన్న ఎమ్మెల్యేవిద్యార్థులను దత్తత తీసుకున్న రత్న కుమార్ కి అభినందనలు తెలిపిన ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ మండలంలోని కార్యకర్తలు నాయకులు అభినందించారు

# మంచాల గ్రామంలో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం

## కూటమి ప్రభుత్వంపై ప్రజల ప్రశంసల జల్లు




నివాస్ న్యూస్ ప్రతినిధి చేబ్రోలు గుంటూరు జిల్లా చేబ్రోలు మండల పరిధిలోని ధూళిపాళ్ళనరేంద్రకుమార్ ఆదేశాల మేరకు మంచాల గ్రామంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం లో భాగంగా కూటమి ప్రభుత్వం సంవత్సర కాలం పూర్తిచేసుకొని ప్రజలకి ఏమేమి సంక్షేమ కార్యక్రమాలు అమలు చేశామో కూటమి నాయకులు మంచాల గ్రామంలో ప్రజలకు వివరించటం జరిగింది కూటమి ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ కార్యక్రమాలు వారికి అందినవో లేదో అని వివరాలు సేకరించారు అమలు చేసిన సంక్షేమ కార్యక్రమాలపై కూటమి ప్రభుత్వం పై ప్రజల అభిప్రాయం అడుగగా ప్రజల నోట అందరూ మంచి ప్రభుత్వం అని తెలిపారు అదేవిధంగా గ్రామంలో ఉన్నటువంటి వారి సమస్యలు అడిగి తెలుసుకోవటం జరిగినది ఈ కార్యక్రమంలో చేబ్రోలు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు మైలావెంకటరామరాజు,మంచాల గ్రామ తెలుగు దేశం పార్టీ అధ్యక్షుడు గూడపాటి శ్రీనివాసరావు మాజీ సర్పంచ్ మండలినేని శ్రీనివాసరావు,అర్షద్ భాషా గ్రామప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీ నాయకుల భూదందాలు, అరాచకాలు ప్రజలు మర్చిపోలేదు

### భూదందాలు అరాచకాలతో చింతలూరుకు చెడ్డ పేరు తెచ్చారు

### ప్రెస్ మీట్ లో ఆ నాయకులు మాట్లాడినవన్నీ అబద్ధాలే

### చింతలూరు నూకాంబిక అమ్మవారి ఆలయ అభివృద్ధి తెదేపా హయాంలోనే

### ప్రెస్ మీట్ లో చింతలూరు తెలుగుదేశం నాయకులు

ఆలమూరు నివాస్ న్యూస్ ప్రతినిధి జూలై 29. సోమవారం వైసీపీ నాయకులు మండల కేంద్రం ఆలమూరులో ఏర్పాటుచేసిన ప్రెస్ మీట్ లో కూటమి ప్రభుత్వాన్ని ఉద్దేశించి మాట్లాడినవన్నీ అసత్యాలే అని చింతలూరు తెలుగుదేశం నాయకులు ధ్వజమెత్తారు. సీనియర్ నాయకులు వైట్ల శేషుబాబు మాట్లాడుతూ చింతలూరు తెలుగుదేశం నాయకులను చల్లని తల్లి నూకాంబికా అమ్మవారితో పోల్చినందుకు ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. తాము సైతం ప్రజలంతా చల్లగా ఉండాలని కోరుకుంటామని తెలిపారు. వైసీపీ నాయకుల వలే కూటమి నాయకులు ఎవరూ భూదందాలు చేయడం లేదని విమర్శించారు. చింతలూరు వైసీపీ నాయకుడు ఆ ప్రెస్ మీట్ లో మాట్లాడినవన్నీ అసత్యాలే అన్నారు. కూటమి అధికారంలోకి వచ్చాక చింతలూరులో కొత్తగా పెన్షన్లు ఇవ్వడం లేదన్నది సరికాదన్నారు. నూతనంగా అర్హుల జాబితా వచ్చిందని, వారిలో 17 మందిలో స్వయానా వైసీపీ నాయకుల కుటుంబ సభ్యురాలైన సోదరికే పెన్షన్ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఇక ఒక్క చింతలూరు గ్రామంలోని తల్లికి వందనం పథకం కింద 366 మంది విద్యార్థులకు నగదు జమైందని తెలిపారు. ఇంకా 34 మందికి వారి తల్లిదండ్రులకు భూమి ఉండడం, నాలుగు చక్రాల వాహనాలు కలిగి ఉండడం, కరెంట్ బిల్లు అధికంగా రావడం వంటి సహేతుకమైన కారణాల వల్ల మాత్రమే తల్లికి వందనం జమ కాలేదన్నారు. ఈ పరిమితులన్నీ గత వైకాపా ప్రభుత్వంలో పెట్టినవేనన్నారు. గత ప్రభుత్వంలో బకాయి పెట్టిన ఫీజు రియంబర్స్మెంట్ సైతం ఈ ప్రభుత్వం వచ్చాక ఒక్క చింతలూరు గ్రామంలోనే 34 మందికి జమ చేయడం జరిగిందన్నారు. చింతలూరు లోని మహిళలు అందరూ కలిసి అమ్మవారికి ఆభరణాలు తయారు చేయాలనే సంకల్పంతో చుట్టుపక్కల గ్రామాలు తిరిగి సుమారు 45 కేజీలు సేకరించి ఆభరణాలు తయారు చేయించారని, అమ్మవారికి సమర్పించారని తెలిపారు. వారితో పోటీగా వెండి మేము సేకరిస్తామంటూ వైసీపీ నాయకుడు సేకరించిన వెండితో ఇప్పటివరకు అమ్మవారికి ఏ ఆభరణము చేయించలేదని, దేవస్థానానికి అమ్మవారికి అప్పగించలేదని విమర్శించారు. దానితో అతనికి వెండి ఇచ్చిన దాతలు సైతం అయోమయంలో ఉన్నారన్నారు. అమ్మవారి ఆలయ అభివృద్ధికి తెలుగుదేశం కార్యకర్తలు, నాయకులు ఒక కమిటీగా ఏర్పడి సుమారు కోటి రూపాయలు విరాళం సేకరించారని తెలిపారు. గతంలో తెలుగుదేశం ప్రభుత్వం ఉన్నప్పుడు అమ్మవారి దేవస్థానానికి 1కోటి రూపాయలు వరకు నిల్వ ఉండేలాగా చేసి 2019లో వైసీపీ ప్రభుత్వానికి అప్పచెబితే, అమ్మవారి ఆలయ అభివృద్ధి నిమిత్తం దేవాదాయ శాఖ గ్రాంట్లు



ఇచ్చే సందర్భంలో ఒక్క రూపాయి కూడా దాతలు నుంచి సేకరించలేక, ఆ కోటి రూపాయల నుంచే రూ.60 లక్షలు జమ చేసి గ్రాంట్లు తెచ్చారని అన్నారు. ఇప్పటికీ వైసీపీ నాయకుడు వద్ద జెయింట్ వీల్ మొదలైన వాటికి సంబంధించి రూ.9 లక్షల సొమ్ము ఉందని వాటిని ఇప్పటివరకు అమ్మవారి ఆలయానికి జమ చేయలేదని విమర్శించారు. మండలంలో మడికి మొదలైన గ్రామాల్లో బ్రాహ్మణుల, వైశ్యుల భూములపై పెత్తనం చేసి ల్యాండ్ సెటిల్మెంటులతో చింతలూరు కి చెడ్డ పేరు తెచ్చిన ఘనత వైసిపి నాయకులకే దక్కుతుందన్నారు. మట్టి, ఇసుక దందాలతో చెలరేగిపోయి మాఫియా అవతారమెత్తింది మీరు కాదా అని ప్రశ్నించారు. చెరువు తవ్వి ఆ మట్టి అమ్మవారి భూముల్లో వేసి రూ.3 లక్షల రూపాయలు డ్రా చేసుకున్న ఘనత వైసీపీ నాయకుడికే దక్కిందన్నారు. తెలుగుదేశం నాయకులు కానీ, కార్యకర్తలు కానీ ఏనాడు ఇసుక అక్రమ దందాలు, మట్టి మాఫియాలు, భూ సెటిల్మెంట్లకు పాల్పడలేదని తెలిపారు. వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు చింతలూరులో ప్రధాన నాయకుడు మహిళలను, దివ్యాంగులను బెదిరింపులతో మానసిక వేదనకు గురిచేసి పింఛన్లు సైతం ఆపేసిన ఘనుడన్నారు. కూటమి అధికారంలోకి వచ్చాక చింతలూరులో ప్రశాంతత నెలకొందని తెలిపారు. స్వయాన వైసిపి నాయకుడు సోదరుడే ప్రభుత్వ ఔట్సోర్సింగ్ ఉద్యోగిగా ఉన్న అతను ప్రశాంతంగా ఉద్యోగం చేసుకుంటున్నాడు అంటే కూటమి ప్రభుత్వం కనుకే అన్నారు. ఇదే వైసీపీ ప్రభుత్వం లో టిడిపి కార్యకర్తలు అసలు ఉద్యోగం చేయనిచ్చేవారా? అని ప్రశ్నించారు. వైసిపి నాయకులు వేసిన అక్రమ లేఅవుట్లలో స్థలాలు కొన్నవారు ఇబ్బందులు పడుతుంటే వారి ఇబ్బందులు ఇప్పుడు కూటమి ప్రభుత్వం పరిష్కరించాల్సి వస్తుందన్నారు. ఇప్పటికైనా చింతలూరు నూకాంబికా అమ్మవారి అనుగ్రహంతో వైసీపీ నాయకుల మనసు మారాలని వారు ఆకాంక్ష వ్యక్తం చేశారు. తప్పుడు ఆరోపణలతో చింతలూరు గ్రామ ప్రశాంతతను చెడగొట్టవద్దని కోరారు. వైసీపీ కన్నా అనేక రెట్లు కూటమి పాలన బాగుందని ప్రజలే అంటున్నారని గ్రహించాలన్నారు.


# 'వార్' బ్యూటీ హొయలు చూశారా!



తెలుగులో నాని హీరోగా నటించిన 'ఆహా కళ్యాణం' సినిమాలో హీరోయిన్‌గా నటించిన ముద్దుగుమ్మ వాణి కపూర్. తెలుగులో నాని హీరోగా నటించిన 'ఆహా కళ్యాణం' సినిమాలో హీరోయిన్‌గా నటించిన ముద్దుగుమ్మ వాణి కపూర్. సినిమా ఇండస్ట్రీలో తెరంగేట్రం చేసిన చాలా కాలం తర్వాత బ్రేక్ దక్కింది. 2013లో శుద్ధ దేశీ రొమాన్స్ సినిమాతో ఇండస్ట్రీలో నటిగా అడుగు పెట్టిన వాణి కపూర్ ఆ తర్వాత చేసిన ఆహా కళ్యాణం, బేఫికర్ సినిమాలు పెద్దగా ఆడకపోవడంతో దాదాపు అయిదు సంవత్సరాలు హిట్ కోసం వెయిట్ చేయాల్సి వచ్చింది. ఎప్పుడైతే ఈ అమ్మడికి హృతిక్ రోషన్ 'వార్' సినిమాలో నటించే అవకాశం దక్కిందో అప్పుడే ఈ అమ్మడి ఫేట్ మారిపోయింది. బాలీవుడ్‌లో వార్ సినిమా ఈమెకు బ్రేక్ ఇచ్చింది. ఆ సినిమా తర్వాత వరుసగా సినిమాలు చేస్తూ బిజీగా ఉంది. వార్ సినిమా తర్వాత వాణి కపూర్ బాలీవుడ్‌లో 2021లో బెల్ బాటమ్, చండీగఢ్ కరే ఆషికి సినిమాలతో ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఆ సినిమాలు సైతం వాణి కపూర్ క్రేజ్‌ను పెంచాయి. స్టార్ హీరోల సినిమాల్లో నటిస్తూ ఉండటంతో ఈ అమ్మడి క్రేజ్ పెరుగుతూ బాలీవుడ్‌లో స్టార్ హీరోయిన్స్ జాబితాలో చేరింది. ప్రస్తుతం ఈ అమ్మడు బాలీవుడ్ టాప్ స్టార్ హీరోయిన్‌గా కొనసాగుతున్న విషయం తెల్సిందే. ప్రస్తుతం ఈ అమ్మడి చేతిలో నాలుగు సినిమాలు ఉన్నాయి. ఈమె నటించిన రైడ్ 2 సినిమా త్వరలో ప్రేక్షకుల ముందుకు రాబోతున్న విషయం తెల్సిందే. ఆ సినిమా విజయంపై వాణి కపూర్ చాలా నమ్మకంగా కనిపిస్తుంది. సినిమాల్లో ఈ మధ్య కాలంలో చాలా బిజీ అయిన వాణి కపూర్ సోషల్ మీడియాలో భారీ ఫ్యాన్ ఫాలోయింగ్‌ను సొంతం చేసుకుంది. ఇన్‌స్టాగ్రామ్‌లో ఈ అమ్మడు దాదాపుగా 80 లక్షల ఫాలోవర్స్‌ను సొంతం చేసుకుంది. తన ఫాలోవర్స్‌ని ఎంటర్ టైన్ చేయడం కోసం వాణికపూర్ రెగ్యులర్‌గా తన అందమైన ఫోటోలను షేర్ చేయడంతో పాటు, రెగ్యులర్ సినిమా అప్‌డేట్స్, తన పర్సనల్ లైఫ్ కి సంబంధించిన ఫోటోలు, వీడియోలను షేర్ చేస్తూ ఉంటుంది. తాజాగా మరోసారి ఈమె తన అందమైన ఫోటోలను షేర్ చేయడం ద్వారా అందరి దృష్టిని ఆకర్షించింది. ఎప్పటిలాగే ఈసారి కూడా అందంతో ఆకట్టుకుంది. కలర్ఫుల్ ప్రోమో! లాంగ్ ఫ్రాక్‌లో సింపుల్ మేకోవర్‌తో, లూజ్ హెయిర్ స్టైల్‌తో సింప్లీ సూపర్ అంటూ నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. ఇంతటి అందగత్తెకు చాలా ఆలస్యంగా ఆఫర్లు వస్తున్నాయని కొందరు కామెంట్స్ చేస్తున్నారు. మరికొందరు వాణి కపూర్ వయసు పెరుగుతున్నా కొద్ది మరింత అందంగా కనిపిస్తుందని అంటున్నారు. ప్రస్తుతం ఈమె నటిస్తున్న సినిమాల్లో రైడ్ 2 తో పాటు మరో రెండు లేదా మూడు సినిమాలు ఈ ఏడాదిలోనే ప్రేక్షకుల ముందుకు వచ్చే అవకాశాలు

# సౌత్ డైరెక్టర్లకు సిగ్నల్ పంపిన 'సాహో' బ్యూటీ


సాహో చిత్రంలో శ్రద్ధా కపూర్, జాక్వెలిన్ ఫెర్నాండెజ్, మదిరా భేడి లాంటి భామలు నటించిన సంగతి తెలిసిందే. సాహో చిత్రంలో శ్రద్ధా కపూర్, జాక్వెలిన్ ఫెర్నాండెజ్, మదిరా భేడి లాంటి భామలు నటించిన సంగతి తెలిసిందే. వీళ్లతో పాటు పోలీస్ అధికారి పాత్రలో కనిపించింది ఈవ్ లిన్ శర్మ. వాజీ నగరంలో స్పెషల్ పోలీసాఫీసర్ వింగ్ లో పని చేసే హాటెస్ట్ పోలీస్ అధికారిగా .. నీల్ నితిన్ కొలీగ్ గా కనిపించింది శర్మ గాళ్. అయితే సిన్సియర్ పోలీస్ అధికారిణిగా యూనిఫాంలో కనిపించిన ఈవ్ లిన్ ఒరిజినల్ గా బోల్డ్ అమ్మాయి. ప్రస్తుతం పెళ్లయి ఒక బిడ్డ తల్లి కూడా. అయినా కానీ తనలో ఎంతమాత్రం వేడి తగ్గలేదు అనేందుకు ఇదిగో ఇక్కడ ఈ ఫోటోనే ప్రూఫ్. నన్ను ఇలా చూస్తే జీవితం తలకిందులే! అనేంతగా కవ్విస్తోంది మరి. వేడి పెంచడం ఈ అమ్మడి రెగ్యులర్ హ్యాబిట్. సుదీర్ఘ కాలం బాలీవుడ్ లో ఉన్నా ఈవ్ లిన్ పెద్ద స్టార్ కాలేకపోయింది. బాలీవుడ్ లో యే జవానీ హై దివానీ– యారియాన్ లాంటి చిత్రాల్లో నటించిన ఈ భామ స్టార్ గా బిజీ అయిపోతుందని భావించినా ఆశించిన రేంజుకు చేరలేకపోయింది. బాలీవుడ్ లో సరైన గాడ్ ఫాదర్ లేకపోవడంతో ఈవ్ లిన్ కెరీర్ జర్నీ ఆశించినంతగా సాగలేదు. ఆ క్రమంలోనే ఆస్ట్రేలియలో డాక్టర్ వృత్తిలో ఉన్న తుషాన్ ని వివాహం చేసుకుంది. ఇక పెళ్లి తర్వాతా ఈవ్ లిన్ నటనా కెరీర్ మరింత నెమ్మదించింది. ప్రస్తుతం బాలీవుడ్‌లో రీఎంట్రీ కోసం సిద్ధమవుతోంది. మారిన ట్రెండ్ లో సౌత్ లోను నటించేందుకు ఈ భామ సిద్ధమేనని నిర్మాతలకు సిగ్నల్స్ పంపుతోందట. తాజాగా ఈవ్ లిన్



స్వయంగా షేర్ చేసిన రెడ్ హాట్ ఫోటోషూట్ ఇంటర్నెట్ లో వైరల్ గా మారింది. ఈ ఫోటోగ్రాఫ్స్ లో ఈవ్ లిన్ స్పెషల్ గా కనిపిస్తోంది. అమ్మగా మారడానికి ముందు జీవితంలో ఇలా ఉన్నాను. మరపురాని ఇండియా షూట్‌కి తిరిగి వస్తున్నాను – ఎందుకంటే కొన్ని క్షణాలు రెండవ స్పాట్‌లైట్‌కు అర్హమైనవిఅని తాజా ఫోటోషూట్ కి క్యాప్షన్ ఇచ్చింది.

# నెహా షెట్టీ.. డైమండ్ లాంటి గ్లామర్ డోస్

తెలుగు తెరపై ఆకట్టుకునే అందంతో పాటు స్టైల్ స్టేట్‌మెంట్‌ను మిక్స్ చేస్తూ దూసుకుపోతున్న నెహా షెట్టీ.. తన లేటెస్ట్ ఫొటోషూట్‌తో మరోసారి సోషల్ మీడియాను షేక్ చేసింది తెలుగు తెరపై ఆకట్టుకునే అందంతో పాటు స్టైల్ స్టేట్‌మెంట్‌ను మిక్స్ చేస్తూ దూసుకుపోతున్న నెహా షెట్టీ.. తన లేటెస్ట్ ఫొటోషూట్‌తో మరోసారి సోషల్ మీడియాను షేక్ చేసింది. డ్రీమ్‌లా కనిపించే ఓ వైట్ లెహంగా లుక్‌లో నెహా చేసిన అటిట్యూడ్ పొస్.. ఫ్యాషన్ వలయంలో ఉన్నవారిని ఆకట్టుకుంది. ఈ లుక్‌లో ఆమె 'ఐ వాక్‌డ్ అవుట్ ఆఫ్ ఎ డ్రీమ్ బట్ మేక్ ఇట్ ఫ్యాషన్' అని క్యాప్షన్ పెట్టింది. వైట్ లెహంగాలో నెహా షెట్టీ రాయలుక్‌లో బ్యూటీఫుల్ అనే కామెంట్స్ వస్తున్నాయి. ఈ లుక్‌లో ఆమె ఫోటోలపై నెటిజన్ల నుంచి భారీ స్పందన వచ్చింది. స్పెషల్‌గా ఆమె క్యారిజ్మా, మేకప్, జ్యూవెలరీ అన్ని బ్యూటిఫుల్‌గా బ్యాలెన్స్ అయ్యాయి. ప్రత్యేకించి ఆమె ఇచ్చిన ఐ ఎక్స్‌ప్రెషన్స్ ఈ ఫొటోలకు ఎనలేని గ్రేస్ తెచ్చాయి. నెహా షెట్టీ కెరీర్ విషయానికి వస్తే.. ఆమె మొదటిగా కన్నడ సినిమాల ద్వారా సినీ ప్రపంచంలోకి అడుగుపెట్టింది. తరువాత తెలుగు ఇండస్ట్రీలో డీజే టిల్లు వంటి సినిమాల్లో నటించి మంచి గుర్తింపు తెచ్చుకుంది. ఆమె గ్లామర్‌తో పాటు ప్రొఫెషనల్ పెర్ఫార్మెన్స్ కూడా ప్రేక్షకులను ఆకట్టుకుంటోంది. 'రూల్స్ రంజన్', 'గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి' వంటి సినిమాల్లోనూ నెహా నటనకు మంచి మార్కులు వచ్చాయి.



నివాస్ న్యూస్



ఈశాన్యామహేశ్వరిహాట్ ఇన్ బ్లూ